




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 227 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 17 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 227 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 17 TUESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## పవన్ కళ్యాణ్ అరుదైన ఫీట్- ప్రపంచ రికార్డు సర్టిఫికెట్..



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరుదైన ఘనత సాధించారు. కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారిన పవన్ కళ్యాణ్.. సర్కార్ ఏర్పాటు తర్వాత డిప్యూటీ సీఎంగా తనదైన ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఏరికోరి తీసుకున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో సంస్కరణలకు ప్రయత్నిస్తున్న పవన్.. అప్పుడే ఓ వరల్డ్ రికార్డు కూడా సాధించారు. ఈ మేరకు ఆయన సర్టిఫికెట్ కూడా అందుకున్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే తనకు అప్పగించిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తరఫున ప్రపంచ రికార్డ్ సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించినందుకు గానూ ఈ ప్రపంచ రికార్డ్ దక్కింది. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభలకు రికార్డుగా గుర్తింపు ఇచ్చింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ ను ఇవాళ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందచేశారు. హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వా మ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్న ట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ సభలు నిర్వహించకపోవడం, పంచాయతీలను నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన పవన్ కళ్యాణ్ తాము అధికారంలోకి రాగానే దీనిపై రివ్యూ చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13326 సభలు నిర్వహించి అందులో స్థానికంగా చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేయించారు. దీంతో పంచా యతీలకు కొత్త కళ వచ్చినట్లయింది. అలాగే పంచా యితీలకు ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయించారు.

## కేజ్రీవాల్ ఎంట్రీ - కాంగ్రెస్ కు దెబ్బేనా, కీలక మలుపు..!

న్యూఢిల్లీ : ఆప్ అధినేత తాజా నిర్ణయం కాంగ్రెస్ కు ఇబ్బందిగా మారుతోంది. హర్యానాలో కాంగ్రెస్ ఈ సారి గెలుపు ధీమాతో బరిలోకి దిగుతోంది. కాంగ్రెస్ తో పొత్తు చర్చలు కొలిక్కి రాకపోవటంతో ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. రెండు పార్టీలు వేర్వేరుగా పోటీ చేయటం ద్వారా బీజేపీ వ్యతిరేక ఓటు చీలుతుందనే ఆందోళన కాంగ్రెస్ లో కనిపిస్తోంది. కేజ్రీవాల్ హర్యానాలో ఒంటరిగా పోటీ చేయటం వెనుక భారీ లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. తొలుత బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ – ఆప్ కలిసి పోటీ చేయాలని భావించాయి. అయితే సీట్ల అంశం కొలిక్కి రాకపోవటంతో వేర్వేరుగానే బరిలోకి దిగుతున్నాయి. కాంగ్రెస్ 89 చోట్ల బరిలో దిగింది. ఒక స్థానాన్ని సీపీఎంకు ఇచ్చింది. దీంతో.. ఆప్ 40 స్థానాలకు పోటీ చేస్తోంది. పొరుగు రాష్ట్రాలు ఢిల్లీ, పంజాబ్ లో అధికారంలో ఉన్న ఆప్ కు ఈ సారి హర్యానాలోనూ ప్రభావం చూపిస్తామనే నమ్మకంతో ఉంది. ఇప్పుడు హర్యానా ఎన్నికల పైన కేజ్రీవాల్ పార్టీ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ఆప్ 46 స్థానాల్లో పోటీ చేసింది. నామ మాత్రపు ఓట్లను కూడా దక్కించుకోలకపోయింది. కానీ, ఇప్పుడు పరిస్థితి మారిందని ఆ పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీ లిక్కర్ కేసులో జైలుకు వెళ్లిన కేజ్రీవాల్ విడుదల అయ్యారు. ఢిల్లీ సీఎం పదవికి రేపు (మంగళవారం) రాజీనామా చేయనున్నారు. ఢిల్లీలోనూ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక, ఇప్పుడు కేజ్రీవాల్ హర్యానా ఎన్నికల ప్రచారానికి సిద్దమయ్యారు. తన ప్రచారంలో బీజేపీతో పాటుగా కాంగ్రెస్ ను కేజ్రీవాల్ టార్గెట్ చేసే అవకాశం కనిపిస్తోంది. కేజ్రీవాల్ గురించి ప్రజల్లో స్పందన ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదే సమయంలో కేజ్రీవాల్



ప్రచారం..ఆప్ కారణంగా బీజేపీతో పాటుగాకాంగ్రెస్ పార్టీకి సైతం గట్టి దెబ్బ తప్పదనే అవకాశముందని ఆప్ నేతలు అంచనా వేస్తున్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభావం.. పట్టణ ఓటర్లపై ఎక్కువగా ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి. ఢిల్లీ, పంజాబ్ సరిహద్దుల్లోని బీజేపీ వ్యతిరేక ఓట్లను సైతం ఆమ్ ఆద్మీ పార్టీ కొల్లగొట్టే అవకాశముందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో..ఇప్పుడు హర్యానా ఎన్నికల్లో కేజ్రీవాల్..ఆప్ ప్రభావం బీజేపీ కంటే కాంగ్రెస్ కు టెన్షన్ పెంచుతున్నాయి.

## 18 నుంచి ఎన్‌పీఎస్ వాత్సల్య.. ప్రారంభించనున్న నిర్మలా సీతారామన్



దిల్లీ: తమ పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారికోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సెప్టెంబర్ 18న ప్రారంభించనున్నారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ , కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఆర్థిక శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం. పథకం ప్రారంభంతో పాటు విధివిధానాలు తెలియజేయనున్నారు. 18 ఏళ్లలోపు బాలబాలికల పేరుతో తల్లిదండ్రులు/సంరక్షకులు ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతా తీసుకోవచ్చు. పిల్లలు మేజర్లు అయ్యాక ఈ ఖాతా సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా మారుతుందని జులైలో ప్రకటించిన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. దేశంలోని ప్రజలందరికీ సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో 2004లో తీసుకొచ్చిన ఎన్‌పీఎస్.. పన్ను ప్రయోజనాలతో పాటు, దీర్ఘకాలిక పెట్టుబడి పథకంగా బాగా ప్రాచుర్యం పొందింది. దీన్ని ఇప్పుడు మరింత విస్తృత పరుస్తూ మైనర్లకూ వాత్సల్యను అందుబాటులోకి తేవడం గమనార్హం. సుకన్య సమృద్ధి యోజన, పీపీఎఫ్ వంటి మదుపు పథకాలకు ఇది అదనం. ఎన్‌పీఎస్ వాత్సల్య వల్ల ముందుగానే పెట్టుబడులు ప్రారంభించడానికి వీలు పడుతుంది. దీనివల్ల చక్రవడ్డీ ప్రయోజనాన్ని పొందే అవకాశం ఉంటుంది. మైనర్లుగా ఉన్నప్పుడే ఎన్‌పీఎస్ ఖాతా తెరవడం వల్ల రిటైర్మెంట్ నాటికి పెద్ద మొత్తంలో కార్పస్ సమకూరుతుంది. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతా వల్ల చిన్నతనంనుంచే తమ పిల్లలకు నుంచే పొదుపు అలవాటు చేయొచ్చు. సాధారణంగా ఎన్‌పీఎస్‌లో టైర్–1, టైర్–2 ఖాతాలుంటాయి. టైర్–1 ప్రాథమిక పింఛను ఖాతా. ఇందులో చేరినప్పుడు ఉపసంహరణలపై కొన్ని పరిమితులు ఉంటాయి. టైర్–2లో స్వచ్ఛంద పొదుపు పథకంలాంటిది. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడిపై సెక్షన్ 80సీసీడీ(1బీ) కింద రూ. 50,000 వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఇది సెక్షన్ 80సీ పరిమితి రూ. 1,50,000కు అదనం. పదవీ విరమణ తర్వాత (60 ఏళ్లు) ఎన్‌పీఎస్ నిధిలో 60 శాతాన్ని ఒకేసారి వెనక్కి తీసుకోవచ్చు. మిగతా 40 శాతంతో తప్పనిసరిగా యాన్యుటీ పథకాలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా పదవీ విరమణ తర్వాత పింఛను పొందేందుకు వీలవుతుంది.

## సవాల్‌గా మారిన ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్ల తొలగింపు.. ప్లాన్ 5 సఫలమయ్యేనా..?



విజయవాడ : ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద చిక్కుకున్న బోట్ల తొలగింపునకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఏడోరోజూ బోట్ల వెలికితీత పనుల్లో బెకెమ్ సంస్థ ఇంజినీర్లు, అధికారులు, సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు అమలు చేసిన నాలుగు వ్యూహాలు విఫలమవడంతో సరికొత్త ప్లాన్‌తో బోట్లను బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఒక్కోటి 40 టన్నుల బరువుండి నదిలో ఇసుక డ్రెడ్జింగ్ చేసే రెండు భారీ ఇసుక బోట్లను ఇనుప గడ్డర్లతో అనుసంధానించిన ఇంజినీర్లు.. వాటిని ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్దకు తీసుకువచ్చారు. ఈ రెండు భారీ బోట్లు 300 టన్నులకు పైగా బరువును అవలీలగా లాగేలా గడ్డర్లను అమర్చారు. కృష్ణా నదిలో బ్యారేజీ 67వ గేటు వద్ద చిక్కుకున్న భారీ బోటును పైకి తీసుకు వచ్చి రెండు పడవల మధ్య భాగంలో గొలుసులు, రోప్‌లతో గట్టిగా కట్టారు. రెండు పడవలను ఒకేసారి నడుపుతూ చిక్కుకున్న పడవను ఒడ్డుకు లాక్కుని వచ్చేలా ప్రణాళికను అమలు చేస్తున్నారు. గత ఆరు రోజులుగా 4 రకాల ప్లాన్లను ఇంజినీర్లు అమలు చేయగా అన్నీ విఫలమయ్యాయి. తొలుత వంద టన్నుల బరువు ఎత్తే రెండు భారీ క్రేన్లతో బోట్లకు కట్టి ఎత్తే ప్రయత్నం చేయగా విఫలమైంది. డైవింగ్ టీంలతో బోట్లను రెండు భాగాలుగా ముక్కలు చేసి బయటకు తీసేందుకు చేసిన ప్రయత్నమూ ఫలించలేదు. భారీ పడవలను వెలికి తీయడంలో అనుభవం ఉన్న కాకినాడకు చెందిన అబ్బులు టీంను రంగంలోకి దింపారు. భారీ పడవలకు రోప్‌లను కట్టి వెనక్కి లాగగా 20 మీటర్ల దూరం వచ్చి ఇసుకలో చిక్కుకుని పైకి రాలేదు. ఆదివారం పొక్లెయిన్‌కు రోప్‌లు కట్టి రోజంతా లాగినా కేవలం 5 మీటర్లు మాత్రమే కదిలి.. బయటకు రాకుండా మొరాయించాయి. దీంతో ఈ రోజు ప్లాన్ 5ను అమలు చేస్తున్నారు. ప్లాన్ సఫలమైతే ఒక బోటును వెలికి తీయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఉగ్రవాదాన్ని పాతిపెడతాం : అమిత్ షా



శ్రీనగర్: ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని, మరోసారి కనిపించనంత స్థాయిలో పాతిపెడతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ పాలనలో ఉగ్రవాదాన్ని పునరుద్ధరణకు ఎవ్వరూ సాహసించలేరన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కిశ్త్‌వార్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ఆయన.. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కలిసి ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేవన్నారు. "మరోసారి కనిపించనంత స్థాయిలో ఉగ్రవాదాన్ని రూపుమాపుతాం. ప్రధాని మోదీ పాలనలో దాన్ని పునరుద్ధరించేందుకు ఎవరూ సాహసించలేరు. ఉగ్రవాదుల విడుదల గురించి నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌ల మేనిఫెస్టోలో పేర్కొంటున్నారు. ఇది మోదీ ప్రభుత్వం. జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదాన్ని (మిగతా 3వ పేజీలో)

## వందేభారత్ తయారీ వ్యయం 50 శాతం పెంపు.. స్పందించిన రైల్వేశాఖ



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వందే భారత్ రైళ్లలో మరింత అధునాతన సేవలను ప్రయాణికులకు అందించేందుకు కృషి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మోదీ సర్కార్ వందే భారత్ రైళ్లలో స్లీపర్ కోచ్‌ల తయారీ వ్యయాన్ని 50 శాతానికి పెంచినట్లు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఆరోపించారు. దీనిపై స్పందించిన రైల్వే శాఖ ఆయన వ్యాఖ్యలను కొట్టిపారేసింది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని సూచించింది. "ఈ ఏడాది వందే భారత్‌లో స్లీపర్ల తయారీ కోసం కేంద్రం రూ. 58 వేల కోట్ల ఒప్పందాన్ని మోదీ సర్కార్ సవరించింది. దీంతో 200 రైళ్లు కాస్త 133కు తగ్గాయి. దీని కారణంగా రూ. 290 కోట్ల విలువైన రైలు.. రూ. 436 కోట్లకు పెరిగింది. ఈ పరిణామంతో ఖర్చు 50 శాతానికి పెరిగింది. అంతేకాకుండా ఏసీ కోచ్ సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయి. వీటిని పొందగల శక్తి పేద వారికి ఉంటుందా..? ఈ కాంట్రాక్ట్‌లో 50 శాతం ఖర్చు పెరగడం వల్ల ఎవరికి లాభం..?" అంటూ టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే ప్రశ్నించారు. ఎంపీ చేసిన వ్యాఖ్యలపై రైల్వేశాఖ స్పందించింది. అవి కేవలం ఆరోపణలు మాత్రమేనని తోసిపుచ్చింది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని కోరింది. సవరించిన ఒప్పందం గురించి వివరణ ఇచ్చింది. ఒక్కో కోచ్ తయారీకి అయ్యే ఖర్చును బట్టి రైలు విలువను లెక్కిస్తారని తెలిపింది. "కాంట్రాక్టు ప్రకారం.. ప్రయాణికుల సౌలభ్యం కోసం పొడవైన రైళ్లను తయారు చేయాలనుకున్నాం. అందుకోసం కోచ్‌ల సంఖ్యను 16 నుంచి 24కి పెంచాం. అందువల్ల రైళ్ల సంఖ్య తగ్గింది. సవరించడానికి ముందుకు 200 రైళ్లలో 16 చొప్పున అంటే 3,200 కోచ్‌లు ఉండేవి. ప్రస్తుతం దీనిలో కాస్త మార్పు ఉంటుంది. 133 రైళ్లలో 24 కోచ్‌లు ఉంటాయి. అంటే 3,192 కోచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. రైలు ప్రయాణానికి ఉన్న డిమాండ్ దృష్టిలో ఉంచుకుని నాన్ ఏసీ కోచ్‌లు (12,000) కూడా తయారు చేస్తున్నాం" అని వెల్లడించింది.



## సీఎం చంద్రబాబు పట్టుదలతో విజయవాడలో సాధారణ పరిస్థితులు: మంత్రి ఆనం

తిరుమల: సీఎం చంద్రబాబు పట్టుదలతో విజయవాడ ప్రాంతంలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. తిరుమల శ్రీవారిని వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన దర్శించుకున్నారు. (మిగతా 3వ పేజీలో)

## భారత్‌లో జమిలి ఎన్నికలు అసాధ్యం: చిదంబరం కీలక వ్యాఖ్యలు



దిల్లీ: ప్రస్తుత ఎన్డీఏ పాలనలోనే జమిలి ఎన్నికల నిర్వహణ మొదలవుతుందన్న ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమని అన్నారు. అలా చేయాలనుకుంటే రాజ్యాంగానికి కనీసం ఐదు సవరణలు అయినా చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగ సవరణలను ఉభయ సభల్లో ప్రవేశపెట్టేందుకు ఎన్డీయే సర్కారు వద్ద తగిన సంఖ్యాబలం లేదని తెలిపారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' అనే విధానాన్ని ఇండియా కూటమి వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. రిజర్వేషన్లను రద్దు చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని ఇటీవల ప్రధాని మోదీ అన్న వ్యాఖ్యలపై స్పందిస్తూ మేము ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నాము. వాటిని రద్దు చేయాలని ఎందుకు కోరుకుంటాం 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగించాలని వేం చెబుతున్నాం..జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు. అక్టోబర్ 5న జరగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తుందా అని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ "ఎన్నికలు జరిగిన అనంతరం ఎమ్మెల్యేల ఇష్టాయిష్టాలను తెలుసుకున్నాక సీఎం ఎవరనేది హైకమాండ్ ప్రకటిస్తుంది. అదే పద్ధతి. హరియాణాలోనూ అదే విధానాన్ని కొనసాగిస్తాం" అని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని చిదంబరం ప్రజలను అభ్యర్థించారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తామని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నుంచి బయట పడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.



## మహిళా భద్రతపై ప్రజాచైతన్యం పెంచాలి

న్యూఢిల్లీ : సమాజంలో మహిళల భద్రత, గౌరవంపై అవగాహన పెంచాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఏ మహిళ ఎక్కడైనా. ఎప్పుడైనా అభద్రతకులోనుకాని పరిస్థితి నెలకొల్పాల్సిన ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఏదైనా దేశ బలం మహిళల సాధికారతపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. సీఎన్ఎన్–న్యూస్18 షీశక్తి 2024 కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. "మన మహిళలు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎప్పుడూ ధైర్యం, శక్తి ప్రదర్శిస్తూ ముందడుగు వేస్తున్నారు. (మిగతా 3వ పేజీలో)

# ఎడిటోరియల్

## ప్రపంచ వచనాలు

'పాప పుణ్యాలనేటటువంటివి/ మీ చేతుల్లో ఉన్నవి/ అయ్యా అంటే స్వర్గం/ ఒరే అంటే నరకం/ కూడల సంగమదేవా!' ఇది బసవన్న చెప్పిన ఎన్నో వచనాల్లో ఒకటి. కన్నడిగుల విశిష్ట సారస్వతం వారి 'వచనాలు'. కన్నడ ఉపనిషత్తులుగా ఇవి కీర్తినొందాయి. వీరశైవ భావధార ఉద్ధృతంగా ప్రవ హించిన పన్నెండో శతాబ్దంలో ఇవి వెలువడ్డాయి. ఈ వచనకారులు ఒక్కరు కాదు, లెక్కకు మిక్కిలి. 'పారేనదికి/ ఒళ్లంతా కాళ్లు/ మండే నిప్పుకి/ ఒళ్లంతా నోళ్లు/ వీచే గాలికి/ ఒళ్లంతా చేతులు/ గుహేశ్వరా/ నీ వాళ్లకి/ ప్రతి అంగం లింగమే' అన్నాడు అల్లమ ప్రభు. ఛందస్సును అనుసరించకుండా, పాండిత్య ప్రకర్ష లేకుండా, సరళంగా, భావ ప్రధానంగా రాసిన ఈ వచనాలు అందులోని పదాల తూగు వల్ల ఒక లయను కలిగివుంటాయి. కొంతమంది శాస్త్రీయ సంగీత గాయకులు వీటిని ఆలపించడం కద్దు. మానవత్వాన్నీ, కాయక ధర్మాన్నీ ఈ వచనాలు చాటిచెప్పాయి. కులాల మధ్య, స్త్రీ పురుషుల మధ్య తేడాలను నిరసించాయి. జంగముడు ఏ కులానికి, ఏ వృత్తికి చెందినవాడైనప్పటికీ శివునిలా పూజనీయుడేకాక సహపంక్తి భోజనాదులకు అర్హుడే. ఈ విశాల దృక్పథంతో చెప్పి నందువల్లే వచనాలు భక్తేతరుల ఆదరణనూ చూరగొన్నాయి. వీరశైవ భక్తులను 'శరణులు' అన్నారు కాబట్టి, వాళ్లు రాసింది 'శరణ సాహిత్యం' అయ్యింది. ఈ సాహిత్యాన్ని మరింతగా ప్రపంచానికి చేరువ చేసే ప్రయత్నాలను బెంగళూరులోని 'బసవ సమితి' చేస్తోంది. 173 మంది వచనకారుల ఎంపిక చేసిన 2,500 వచనాలను వివిధ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో భిన్న భాషల్లోకి అనువదింప జేస్తోంది. ఇప్పటికే అరబ్బీ, పర్షియన్ లాంటి సుమారు 30 జాతీయ, అంతర్జాతీయ భాషల్లోకి అనువాదమైన వీటిని 2025 జనవరి కల్లా స్పానిష్, జర్మన్, జపనీస్, చైనీస్, ఫ్రెంచ్, నేపాలీల్లోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉంది. పన్నెండో శతాబ్దంలో కళ్యాణకటకము నేలిన బిజ్జలుని కొలువులో బసవేశ్వరుడు మంత్రిగా పనిచేశాడు. వీరశైవ మతానికి ఎనలేని ప్రాబల్యాన్ని కల్పించాడు. బసవడు ఎంతటి కవియో అంతటి తాత్వికుడు. 'ఉన్నవాళ్లు/ గుళ్లు గోపురాలు కట్టిస్తారు/ లేనివాణ్ణి/ నేనేమి చెయ్యాలి?/ నా కాళ్ళే స్తంభాలు/ కాయమే కోవెల/ శిరసే బంగారు శిఖరం/ కూడల సంగమదేవా! విను/ చెడితే స్థావరం చెడుతుంది గాని/ జంగమం చెక్కుచెదరదు' అన్నాడు. బసవన్న స్థాపించిన ఆధ్యాత్మిక సంఘం 'అనుభవ మంటపం'. దానికి వేదిక ఆయన ఇల్లే. దీనికి అధ్యక్షుడు అల్లమ ప్రభు. అధ్యక్ష సింహాసనం పేరు శూన్య సింహాసనం. అనుభవ మంటపం అనే ఆలోచనే మేధా మథనానికీ, ప్రజాస్వామిక భావమార్పిడికీ ఉత్తేజాన్ని ఇచ్చేది. ఇందులో సుమారు 300 మంది శరణులు పాల్గొనేవారు. వాళ్లలో 'వీరరాగిణి' అక్క మహాదేవి సహా 36 మంది స్త్రీలు ఉండటం విశేషం. వీరిలో రకరకాల వృత్తులవాళ్లు ఉన్నారు. 'కట్టెలమ్ముకొనే మోళిగెయ మారయ్య, చెప్పులు కుట్టే మాదార చెన్నయ్య, తోళ్లు పదునుపెట్టే దోహర కక్కయ్య, బట్టలుతికే మడివాల మాచయ్య, వెదురు బుట్టలల్లే మేదర కేతయ్య, పడవ నడిపే అంబిగర చౌడయ్య...' వీళ్లు 'రామనాథా', 'సకలేశ్వరదేవా', 'అమరగుండ మల్లికార్జునా', 'సిద్ధ మల్లికార్జునా' అంటూ తమ ఇష్టదైవాలను మకుటంగా చేర్చుకొని తమ వచనాలను చెప్పారు. 'పిడకలు ఏరటంలోనే/ అయిపోతోంది బ్రతుకంతా/ ఇక నేను/ అన్నం వండేదెప్పుడు,/ తినేదెప్పుడు? కూడల సంగమదేవా' అన్నాడు బసవన్న. 'సువిశాలమైన కన్నడ సాహిత్య క్షేత్రంలో విహరిస్తుంటే వచనాల దగ్గరకు వచ్చేసరికి మనం ఒక తపోవనంలో అడుగు పెట్టినట్లుగా అనిపిస్తుంది. అక్కడ మనకు తారసపడేవారందరూ రుషులూ, సాధువులే! కల్మషంతో నిండిన మనుషుల అంతరంగాలు శుభ్రపడటానికి వారి బోధలు చాలు అనిపిస్తుంది' అంటారు ఈ వచనాల్లో కొన్నింటిని 'మాటన్నది జ్యోతిర్లింగం'గా పాతికేళ్ల క్రితమే తెలుగులోకి అనువదించిన దీవి సుబ్బారావు. తెలుగులో మొట్టమొదట మల్లికార్జున పండితుడు 'శివతత్వ సారం'లో బసవన్నను స్తుతించాడు. పాల్కురికి సోమనాథుడు ద్విపదల్లో బసవ పురాణము రచించి వీరశైవాన్ని ప్రచారం చేశాడు. ఒక తెలుగు కవి తొలిసారిగా రాసిన స్వతంత్ర పురాణం ఇది. శివభక్తులకు శ్రీశైలం మహోజ్జ్వల సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లింది. బసవన్నకు ముందువాడని చెప్పే దేవర దాసిమయ్య శ్రీశైలం వచ్చి ఆగమాలు, పురాణాలు చదువుకొన్నాడు. అల్లమ ప్రభు శ్రీశైలంలో సమాధి నొందాడు. అక్క మహాదేవి శ్రీశైల కదళీవనంలో కాలం గడిపింది. 'కొండల్లో కాక కంచెల్లో ఆడుతుందా నెమలి? / కొలనుల్లో కాక కాలువల్లో ఈదుతుందా హంస/ ...చెన్నమల్లికార్జునుడు కాక అన్యుల్ని తలుస్తుందా నా మనస్సు?' అంటూ తన జీవితాన్ని ఆ చెన్నమల్లికార్జునుడికే అర్పించుకుంది. 'మిణుగురులు ఎగిరితే/ నా ఆకలిదప్పులు అణగారినాయనుకొంటా/ మబ్బులు కరిగితే/ నా స్నానం కొరకు పంపిన జలమనుకొంటా/ కొండరాయి జారిపడితే/ నా తల్లో తురిమిన పూవనుకొంటా/ నా కంఠం తెగితే/ చెన్నమల్లికార్జునా!/ అది నీకర్పితమనుకొంటా' అని పాడుకుంది. ఆమె తపస్సు చేసిందని చెప్పే 'అక్క మహాదేవి గుహలు' ఏ శ్రీశైల యాత్రికుడికైనా దర్శనీయ స్థలం. 'ఆవగింజంత సుఖానికి/ సాగరమంత సంకటం/ తన్నే కోల్పోయి/ నిధిని సాధించానంటే/ అందమేముంది?/ గుహేశ్వరా' అన్నాడు అల్లమ ప్రభు. భక్తి పరవశంలో రాసినవైనప్పటికీ, అంతకుమించిన తాత్విక చింతననూ, మానవ స్వభావాన్నీ ఈ వచనాలు ఆవిష్కరించాయి. అంతేనా? ప్రతి భాషా మేలిమి సాహిత్యాన్నీ అలా పూనిక వహించి ఎల్లలు దాటించాలన్న ప్రేరణను కూడా ఇస్తున్నాయి.

# ఘటన స్థలానికి చేరుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్, మండల ఎస్సై చిరంజీవి



సిద్దవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్16 : కడప చెన్నై జాతీయ రహదారిపై లారీ(1728) ముద్దనూరు నుండి చెన్నైకి ఇసుక తీసుకెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి లారీ దగ్ధమైనది ఈ విషయాన్ని తెలుసుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ మండల ఎస్సై చిరంజీవి చేరుకుని ప్రమాదకటనపై విచారిస్తున్నారు రెండు కిలోమీటర్ల వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి ఇచ్చారు పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు వాహనాలు నడుస్తున్నాయి డ్రైవర్ ప్రసాద్ తెలిపిన సమాచారం మేరకు పోలీసులు విచారిస్తున్నారు

# స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం , రాయచోటి, సెప్టెంబర్ 16:ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు "స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత" అనే ఇతివృత్తంతో "స్వచ్ఛతాహి సేవ – 2024" కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ ను ప్రారంభించి 10 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే ఇతివృత్తంతో స్వచ్ఛతాహి సేవ పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2 న స్వచ్ఛభారత్ దివస్ ను నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో 15 మంది అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1 వ తేది లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల మరియు కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా పరిశుభ్రపరచటం, సఫాయి మిత్రులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అందించడం, తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రలకు సన్మానం ఉంటాయన్నారు. మొదటగా జిల్లాలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. ఈ నెల 17న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభమవుతుందని, 17 న మానవ హారం (హ్యూమన్ చైన్ ) , 18న మొక్కలు నాటే కార్యక్రమం, 19 న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం, 20న పాఠశాల స్థాయిలో స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత" గురించి సాంస్కృతిక కార్యక్రమాలు, 21న క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు, 22 న ఈ కార్యక్రమ ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో అప్లోడ్ చేసి మరింతమందికి అవగాహన కలుగజేయడం, 23 న వేస్ట్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహణ, 24 న గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించడం, 25 న సఫాయి కార్మికులకు అందుతున్న సేవల గురించి సర్వే చేయడం, 26 న సఫాయి మిత్రలకు వైద్య శిబిరాలు నిర్వహించడం, ఈ విధంగా 2వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు పెద్ద ఎత్తున ప్రజలందరి భాగస్వామ్యంతో శ్రమదానం ద్వారా అపరిశుభ్ర ప్రాంతాలను పరిశుభ్రపరచే సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం ఉంటుందన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరిన రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్



రాజంపేట రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 16: రాజంపేట పార్లమెంట్ కేంద్రంగా పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్ కోరారు. మంగంపేట పునరావస్తులను పరామర్శించేందుకు రాజంపేట మీదుగా వెళుతున్న రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సోమవారం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలిసి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ 2014లో నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టినప్పటి నుండి రాజంపేట పాత్రికేయులు ఇళ్ల స్థలాలకై పోరాటం సాగిస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వం లోను విలేకరులకు మొండి చేయి చూపించారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనైనా రాజంపేట పాత్రికేయులను గుర్తించి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిస్వార్థ సేవలు అందిస్తున్న పాత్రికేయులకు ఉండటానికి గూడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పోలి గ్రామంలో 830 సర్వే నెంబర్ లో 9.60 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని, ఉన్నతాధికారులు పరిశీలించి తమకు అక్కడ ఇళ్ల స్థలాల మంజూరుకు ప్రయత్నించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డిని శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఓబులేషు, శివయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహక కార్యదర్శులు కళ్యాణ్, శ్రీహరి, నరసింహ, సహాయ కార్యదర్శులు సి.నరసింహ, చామంచి వెంకటసుబ్బయ్య, దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు జీవీ పీ ఆర్ కె రాయలు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



రాయల్ జర్నలిజం,కడప సెప్టెంబర్ 16 : కడప స్థానిక రిమ్స్ హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు సందర్భంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిమ్స్ సిప్పండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు సత్య కుమార్ పై ఉన్న అభిమానంతో ఇంతటి గొప్ప కార్యం చేయడం అందులో నేను భాగస్వామ్యం పొందడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభా బాయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని మరియు మీ అభిమాన నాయకులు గాని హీరో హీరోయిన్లు జన్మదినాలను సేవా మార్గంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు బీద పరిస్థితిలో ఉన్న వాళ్ళు వస్తారు కాబట్టి వాళ్లకి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ఊరటను ఇస్తాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ హాస్పిటల్ కు వచ్చిన 400 పైగా మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆర్.ఎం.ఓ శ్రీనివాసులు, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్, బిజెపి కార్యకర్తలు రాఘవ, అంబిక, బాలకృష్ణ, మరియు సంస్థ సభ్యులు, రిమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరాపురం పట్టణంలో మిలాద్ ఉన్ నబి



అమరాపురం రాయల్ జర్నలిజం:మత సమరస్యానికి నిదర్శనం జరుపుకునే ప్రవక్త జన్మదినవేడుకలు మండల కేంద్రంలోని సోమవారం మిలాద్ – ఉన్ – నభీ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఉదయం మసీదులలో ప్రత్యేక ప్రార్తనలు జరిపి మడకశిర పట్టణంతో పాటు, నాలుగు మండలాల్లో ఊరేగింపుగా వెళ్లి ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి అన్నివర్గాల ప్రజలకు మీలాద్ ఉన్ నభీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా అమరాపురంలో పట్టణంలో ముస్లీం పిల్లలు నినాదాలు చేస్తూ జెండా పట్టుకుని చేపట్టిన ఊరేగింపు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. హిందూముస్లీంలు బాయిబాయి అంటూ ఒకరికినొకరు కౌగిలించుకుంటూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మసీద్ ముత్వలీలు, ముస్లీం పెద్దలు, ముస్లీం సోదరులు, యువకులు పాల్గొన్నారు.

# నూతనంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం





రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్16: సోమవారం లకిరెడ్డిపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించేందుకులక్కిరెడ్డిపల్లె పట్టణంలోని స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి టిడిపి కార్యాలయం వరకు భారీ జన సందోహం మధ్య గొప్ప ర్యాలీతో టిడిపి కార్యాలయానికి వస్తున్న మన ప్రియతమ నాయకులు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . ర్యాలీ లక్కిరెడ్డిపల్లె పట్టణంలోని మూడు రోడ్ల సర్కిల్ కు చేరుకోగానే టిడిపి నాయకులు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి క్రేన్ తో గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో మంత్రివర్యులు ప్రజలకు రెండు చేతులతో నమస్కరిస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# గంగమ్మ గుడిలో పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 16: లక్కిరెడ్డిపల్లె మండలంలోని గంగమ్మగుడిలో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మంత్రివర్యులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# వినాయకుని గద్దగుండ్ల రాచపల్లి లడ్డు వేలం 76వేలు



రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్16: వినాయక స్వామి నవరాత్రుల అనంతరం గద్దగుండ్ల రాచపల్లి గ్రామం లో నిమ్మజ్జనం కార్యక్రమం లో లడ్డు వేలం పాట పోటా పోటీ పడి 76 వేలు పాడిన కొండూరు చిన్న రెడ్డయ్య రాజు, కళషం వేలం పాట 26 వేలు పాడిన వై. వెంకట సాయి తేజ యాదవ్, చెరుకు గెడలు వేలం పాట 5116/– పాడిన కొండూరు పృథవి రాజు, ఈ సంవత్సరం దేవుని లడ్డు 35 కేజీలుచేయించిన దాత పలుచురి గంగయ్య నిమ్మజ్జనం కార్యక్రమం అందరికి అన్నదానం చేసిన దాతలు గుండ్లురి. రత్నమ్మ, టీచర్, నల్లపల్లి శ్రీనివాసులు, టీచర్,ఎర్పాటు చేసారు. వచ్చే సంవత్సర రాచపల్లి లో దేవుడి విగ్రహం ఇస్తానని బాబు యాదవ్ జ్ఞాపకర్తం చెల్లు పోలీసు గంగరాజు ఇష్టాన్నాడు. వినాయకుని భారీ ఊరేగింపు తో కొలన్నగట్టే, చెక్క భజనలతో డి జె లతో నిమ్మజనం గద్దగుండ్ల రాచపల్లి నుండీ, లక్కిరెడ్డిపల్లి మీదుగా, దోచెరువు లో నిమ్మజ్జనం చేసారు ఈ కార్యక్రమం లో గ్రామం ప్రజలు భారీగా తరలివచ్చారు దాతలు సహకారం, తో వినాయకుస్వామి 9రోజుల పూజల అనంతరం ఈ రోజు భక్తి శ్రద్దల తో భారీ భజనల తో నిమ్మజ్జనం చేసారు. ఈ కార్యక్రమం లో కె వెంకట్రామా రాజు, వై. ప్రసాద్ యాదవ్, పోలీసు గంగరాజు, కె శ్రేనివాస్ రాజు, శ్రేధర్ రాజు, కొండూరు గంగరాజు, కె భార్గవరాజు,సి. శ్రేనివాస్ యాదవ్, కిరణ్ రాజు,,యన్ వెంకటరమణ,రౌత్ మణికంఠ,పి గంగయ్య డి. సాయి,పి శివ ప్రసాద్,చెల్లు గంగయ్య,పి వెంకటరమణ, వై. మల్లి,ధను, గంగరాజు, రామాంజులు,తదితరులు పాల్గొన్నారు.

# కారు బైకు డీ : ఒకరికి తీవ్ర గాయాలు



అమరాపురం రాయల్ జర్నలిజం న్యూస్ :మండలంలోని హేమావతి రోడ్డు మద్దన కుంట క్రాస్ వద్ద కారు బైకు డీ కొనడంతో ఇద్దరికీ గాయాలు అయ్యాయి. వెంటనే అక్కడ ఉన్నవారు అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్ణాటక తుమకూరు కు తరలించారు. కర్ణాటక రాష్ట్రం టి .ఎన్ .కోటే నుంచి ఉదగూరు గ్రామానికి ద్విచక్ర వాహనంలో శివన్న, లక్ష్మణ లు వస్తుండగా మద్దన కుంట క్రాస్ వద్ద, హేమావతి వైపు నుంచి వస్తున్న కారును బైకు డీ కొట్టాయి. దీంతో శివన్నకు రెండు కాళ్లు ఒక చేయి విరిగాయి. లక్ష్మణకు మూగ దెబ్బతిన్నాయి. పూర్తి వివరాలు తెలియనున్నది

# ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్: మంత్రి మండిపల్లి

రాయల్ జర్నలిజం, చిన్నమండం, సెప్టెంబర్ 16:జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్భర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా



నలుమూలల నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

# ఎంపి మిథున్ రెడ్డిని కలిసి న మండల వైసీపీ ప్రజా ప్రతినిధులు



రామసముద్రం సెప్టెంబర్ 16 రాయల్ జర్నలిజం.ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని మండలం లోని వైసీపీ నాయకులు సోమవారం పుంగనూరు లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ మీకు అండగా ఉంటానని ఆదర్యపడకన్నారు.ఎళ్ల వేళలా అందుబాటులో ఉంటానన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్నానాయకులు మండల జడ్పీటీసీ రామచంద్రారెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, కొండూరు కృష్ణా రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి,వైస్ ఎంపిపి రమణారెడ్డి,జై రాంరెడ్డి,బుడ్డా రెడ్డి,సుబ్బారెడ్డి, దొడ్డిపల్లి ఆనంద్,పాపిరెడ్డి,రమణ, చెంగప్ప, వెంకటేష్,రెడ్డివీరేగౌడ్,సర్దార్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని పాతిపెడతాం : అమిత్ షా

*(మొదటి పేజీ తరువాయి)*

ఏ శక్తీ పునరుద్ధరించలేదు" అని అమిత్ షా పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో రెండు శక్తుల మధ్య పోటీ ఉందని.. ఒకవైపు ఎన్సీ, పీడీపీ మరోవైపు భాజపా ఉన్నాయన్నారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆర్టికల్ 370 పునరుద్ధరిస్తామని ఎన్సీ-కాంగ్రెస్ చెబుతున్నాయని.. కానీ, వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరన్నారు. ఆర్టికల్ 370 చరిత్రలో కలిసిపోయిందని, అది తిరిగి రాదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.ఇదిలాఉంటే, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సెప్టెంబర్ 18న తొలి విడత ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 90 స్థానాలకు గాను దక్షిణ కశ్మీర్ అనంత్‌నాగ్, పుల్వామా, షోపియన్, కుల్గాం జిల్లాల్లోని 24 అసెంబ్లీ స్థానాలకు మొదటి దశలో పోలింగ్ జరగనుంది. రెండో దశలో 26 స్థానాలకు, మూడో దశలో మిగిలిన 40 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# సీఎం చంద్రబాబు పట్టుదలతో విజయవాడలో సాధారణ పరిస్థితులు: మంత్రి ఆనం

*(మొదటి పేజీ తరువాయి)*

తొలుత తితిదే అధికారులు ఆయన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి సంపూర్ణ సహకారాలు అందించేలా స్వామివారు దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ఐదేళ్లలో పంచాయతీరాజ్ వ్యవస్థను వైకాపా నాశనం చేసిందని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దాన్ని 100 రోజుల్లో సరి చేశారన్నారు. రాష్ట్రంలో సంతృప్తికర పాలన చేస్తున్న చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామిని వేడుకున్నట్లు చెప్పారు. విజయవాడ వరదల్లో కుట్రకు పాల్పడిన వారికి స్వామి తగిన బుద్ధి చెప్తారన్నారు.మరోవైపు ప్రముఖ సినీ దర్శకుడు రాఘవేంద్రరావు, జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

# మహిళా భద్రతపై ప్రజాచైతన్యం పెంచాలి

*(మొదటి పేజీ తరువాయి)*

మన దేశంలో ఆడవారి భద్రతకు సంబంధించి కఠినచట్టాలు చేశారు. అయినా కానీ, దురదృష్టవశాత్తు అభద్రతా భావం ఇంకా కొనసాగుతోంది. సంప్రదాయవాదం, సామాజిక సంకుచిత భావంతో మహిళలు పోరాడుతున్నారు. చాలా మార్పులు జరిగినా.. ఏళ్ల తరబడి నాటుకు పోయిన సామాజిక భావనలు మహిళా సమానతకు అడ్డంకిగా మారుతున్నాయి. సమాజంగా మనమంతా ఆత్మపరిశీలన చేసుకొని .. పరిస్థితి మెరుగుపడటానికి ఏంచేయాలని ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది.మహిళలకు భద్రత, గౌరవం అనేది దేశ ప్రగతికి చాలా కీలకం. మహిళలకు రక్షణ, వారి మర్యాదను కాపాడుతామని మనందరం కలిసి బలమైన నిర్ణయం తీసుకొని ముందుకు సాగాలి. కొన్ని వందల సంవత్సరాల క్రితమే మన దేశానికి మాతృ హోదా ఇచ్చాము. మనం పుట్టిన ప్రదేశాన్ని తల్లిగా భావిస్తాం. మహిళలకు అత్యుత్తమ గౌరవం ఇచ్చే సంప్రదాయం ఇక్కడ ఉంది. మహిళలను దేవతలుగా పూజిస్తాం. ఒక వైపు దుష్ట సంహారం చేసే కాళీ, దుర్గగా.. మరోవైపు ఆశీర్వదించే లక్ష్మీ, సరస్వతిగా కొలుస్తాము. మహిళలు నిజమైన శక్తికి ప్రతిరూపాలు" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈ సారి షీశక్తి కార్యక్రమం 'బ్రేకింగ్ బ్యారియర్స్' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు. వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన మహిళలు దీనిలో పాల్గొని వారి అనుభవాలను పంచుకోనున్నారు.

# అత్యంత సుందరంగా మంగంపేట అర్ అర్-5 లేఅవుట్

## మంగంపేట ముంపు బాధితులకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## ఆర్ ఆర్ -5 లే అవుట్ లో అన్ని మౌలిక వసతులు : రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర

రాయల్ జర్నలిజం ఓబులవారిపల్లె, సెప్టెంబర్ 16: మంగంపేట ముంపు బాధితులకు కేటాయించిన అర్ అర్-5 లేఅవుట్ అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ ముంపు బాధితులకు కేటాయించిన ఆర్ ఆర్-5, లే అవుట్ నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. మంగపేట ముంపు బాధితులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ గ్రామాలలో గ్రామస్తుల కోరిక మేరకు లేఅవుట్లో అన్ని మౌలిక వసతులు కల్పించి సుందరంగా



తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్ నందు సిసి రోడ్డు, డ్రైనేజ్, స్కూల్ బిల్డింగ్, ఎలెక్ట్రికల్, ప్లే గ్రౌండ్, బరియల్ గ్రౌండ్, పార్క్ తదితర మౌలిక వసతులన్నీ లేఅవుట్ లో కల్పిస్తున్నామన్నారు.కాలనీ నందు విశాలమైన రోడ్లు ఉన్నాయని రోడ్డు కిరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు.అనంతరం రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ..ఆర్ అండ్ ఆర్ 5 లే అవుట్ లో ప్రత్యేక వసతులతో కూడిన పార్కు నిర్మాణం చేపట్టడం జరుగుతుం దన్నారు.కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి సురక్షితమైన ప్రాంతాలకు తరలించడం ప్రతి ఒక్కరూ గమనించదగ్గ విషయమ న్నారు. ఈ లేఅవుట్ నిర్మాణానికి సంబంచి ఎటువంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆర్ అండ్ ఆర్ 5 లేఔట్ నిర్మించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ లేఔట్ లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడం అవుతుందన్నారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి రూపానంద్, రాజంపేట సబ్ కలెక్టర్ నదియాదేవి, తాసిల్దార్ పేరు మున్ని, ఏపీ ఎస్పీడీసీఎల్, పంచాయ తీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు



అమరాపురం రాయల్ జర్నలిజం: భారతీయ జనతా పార్టీతోనే అన్ని వర్గాలప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సడ్లపల్లి కృష్టప్ప అధ్యక్షతన స్థానిక 13 వ వార్డ్ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మొర్చ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకొకసారి ప్రాథమిక సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు . భారతీయ జనతా పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు వార్డు ప్రజలతో భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేరాలని విన్నవించారు.కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి ఏటా మూడు విడతలుగా 6 వేలు రూపాయలు రైతుల ఖాతాలోకి వేస్తున్నారని తెలిపారు. వ్యవసాయు రైతులకు విరివిగా ఎరువులను కేంద్రప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా 117 మంది వార్డ్ ప్రజలు భారతీయ జనతా పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలు మరియు దేశ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంజన్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ నగర అధ్యక్షులు శంకర్, లేపాక్షి మండల మాజీ అధ్యక్షులు బద్రి , కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ నాగార్జున రెడ్డి, శేఖర్, శ్రీనివాసులు, నాగరాజు, మూర్తి, మంజునాథ్, వెంకటేశు, బూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉట్లోత్సవం మహా గణపతి నిమార్జనం

## రంగులు చల్లుకుంటూ మునిగితేలిన యువకులు

రామసముద్రం.సెప్టెంబర్ 16 రాయల్ జర్నలిజం: మండల కేంద్రంలోని గాజులనగరంలో ఆదివారం కనులపండవుగా గందోడి వీధి వినాయక స్వామిని అంగరంగ వైభవంగా పురవీధులలో ఊరేగించి యువతి యువకులు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ స్వామి వారి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గాజుల నగరం మరియు బండమీద వీధి వాళ్లు ఉట్లోత్సవం మరియు వినాయక నిమార్జనం జరిగింది. మేళతాళాల నడుమ పురవీదుల్లో ఊరేగింపు వైభవం గా జరిగింది.అనంతరం యువతి యువకులు రంగులు చల్లుకుని కొలా హోలంగా ఉట్టి కొట్టె కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్దలు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దిగివన్నలప్ప గారి పల్లి లో యువకులు గత పది రోజులుగా స్వామి వారిని పూజించి సోమవారం అంగరంగ వైభవంగా నిమర్జన



కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో స్వామివారిని ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమార్జనం చేశారు.

# గంగమ్మ ఒడి చేరిన గణనాథుడు


## నిమర్జన కార్యక్రమంలో 50 మంది కళాకారులచే నృత్య ప్రదర్శన ఎంతగానో ప్రజలను ఆకట్టుకుంది

## గణనాథుని ఊరేగింపుకు భారీగా తరలి వచ్చిన ప్రజలు : భారీగా బందోబస్తు నిర్వహించిన పోలీసులు



రామసముద్రం సెప్టెంబర్ 16 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి కాలనీ నందు ఏర్పాటుచేసిన గణనాథుని మండపం దగ్గర సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి కాలనీ యూత్ చిన్నలు పెద్దలు మహిళలు వైట్ టీషర్టు ధరించి ఆడుతూ పాడుతూ 50 మంది కళాకారులతో కీళ్లు గుర్రాలు, మెరికట్లు,తమాషా వేషధారణ బొమ్మలు,భారీ వేషధారణ బొమ్మ వీట నడుమ స్వామి వారి ఊరేగింపు చెక్ పోస్ట్ మీదుగా బస్టాండు సంత ఊరుకు ఊరేగింపు నిర్వహించారు. మండలంలో నే ఇంత భారీ ఎత్తున నిమర్జనం చేసేది ఆంజనేయ స్వామి కాలనీ వినాయకుడు నిమర్జనానికి ఓ ప్రత్యేకత ఉండటం విశేషం సమీపంలోని చెరువులో స్వామివారిని అంగరంగ వైభవంగా నిమర్జనం చేశారు.నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి కాలనీ యూత్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జమలుల్ల బాబా దర్గాలో ప్రార్థన నిర్వహించిన మంత్రి మండిపల్లి



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 16:-రాయచోటి పట్టణంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన, జమాలుల్ల బాబా దర్గాలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులుముస్లిం సోదరులందరికీ. మిలాద్-నబీ-శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు

## రూ.25000లు పలికిన విఘ్నేశ్వరుని లడ్డు



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 16 : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని స్థానిక 17వ వార్డులో ని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో స్థానికులు 11 అడుగుల వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులు పాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో ఆదివారం స్వామివారి లడ్డు వేలం నిర్వహించగా "మనలి చైతన్య" స్వామివారి లడ్డును 25 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును తాను



దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అలాగే నిర్వాహకులు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం మరింత ఆనంద దాయకమని తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన కమిటీ సభ్యులకు మనలి చైతన్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వరసిద్ధి వినాయక భక్తి మండలి వారు ఎంతో ఘనంగా ఏర్పాటు చేశారని వచ్చిన ప్రతిభక్తులు భక్త మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ను అందరూ వ్యతిరేకించాలి



రాయల్ జర్నలిజం విజయవాడ సెప్టెంబర్ 16 : మహమ్మద్ ప్రవక్త సమస్త మానవాళికి మార్గ దర్శకులు అని రాష్ట్ర జమాత్ ఇస్లామీ హింద్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ అన్నారు.దేశ సమైక్యత , స్వేచ్ఛా సమానత్వం, మహిళలకి హక్కులు, ఆర్థిక పురోగతి లాంటి వాటివి మహ్మద్ ప్రవక్త భోధనల్లో సూచనలు గా ఉన్నాయి అని అన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు చేయడానికి జాయింట్ పార్లమెంటరి కమిటీ నియమించిందని,ఇది కేవలం మత పరమైన రాజకీయం చేయడం కోసం జరుగుతున్న ప్రయత్నం అని రఫీక్ అన్నారు.అసలు వక్ఫ్ అంటే ముస్లిమ్ ల పూర్వీకులు కష్ట పడి సంపాదించిన ఆస్తులను దైవ మార్గంలో అప్పజెప్పడం జరిగింది అని అన్నారు.ఆ ఆస్తులను కాపాడటం కోసం వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అని ,వక్ఫ్ ఆస్తులు అంటే పూర్వీకులు సంపాదించిన స్థలాలు, పొలాలు ఉంటాయి అని,వాటిని పరిరక్షించడం మాత్రమే వక్ఫ్ బోర్డు విధి అని,ఇందులో ప్రభుత్వంనకు అజమాయిషీ లేదని రఫీ క్ అన్నారు.ఇప్పటి కే డే బై శాతం వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయి అని అన్నారు.అప్పట్లో హైందవ సమాజంలో దేవుని మాన్యాలు అని ఇస్తా రో అలానే ముస్లింలలో వక్ఫ్ భూములు ఉంటాయి అని,రాజ్యాంగంలో మత పరమైన స్వేచ్ఛ అందరికీ ఉందని ,ముస్లింలు దాన ధర్మంగా ఏవైతే ఇచ్చిన స్థిర చరస్తులు ఉన్నా యో అవి ముస్లింల అభివృద్ధికి ఉ పయోగించాలి తప్పా కేంద్ర ప్రభుత్వం పెత్తందారులు కు అప్పజెప్పడం కోసం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ప్రవేశ పెట్టడం సమంజసం కాదు అని అన్నారు.వక్ఫ్ బోర్డు వలన దేశ సంపదకు గాని ,దేశ సమైక్యతకు గాని ఏటువంటి నష్టం వాటిల్లాదని, కావాలనే మత విద్వేష లు రెచ్చ గొట్టేందుకే ఇలాంటి సవరణ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది అని అన్నారు.ముస్లిమేతర సోదరులు అందరూ ఆలోచన చేయాలి అని,రానున్న కాలంలో వక్ఫ్ సవరణ బిల్లు లాగే దేవుని మాన్య భూములూ కు కూడా కేంద్రం సవరణ బిల్లు పేరుతో పెత్తందారులు కు అప్ప జెపుతుందని అన్నారు.ముస్లింలు ఏ విధంగా అయితే వక్ఫ్ సవరణ బిల్లు ను వ్యతిరేకిస్తున్నా రో అదే విధంగా ముస్లిమేతర సోదరులు కూడా ఈ బిల్లును వ్యతిరేకించాలని రఫిక్ కోరారు .తోటి వారికి సాయ పడాలి అన్నదే ఇస్లాం చెబుతుంది అని,అందులో భాగంగా గతంలో కానీ,ప్రస్తుత విజయవాడ వరదల్లో బాధితులకు గాని రాష్ట్ర జమాత్ ఇస్లామీ , ఐ వై యం, ఎస్ ఐ ఒ తరుపున కులమతాలకు అతీతంగా సహాయ కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.ఇస్లాం అంటే ఎవరికి హాని చేయనిది అన్నారు.అందరూ రాజ్యాంగ స్ఫూర్తిని,లౌకిక తత్వాన్ని ,దేశ సమైక్యత ను కాపాడుకోవాలని కోరారు.

# నిమజ్జనం వేళ నగర వాసులకు కీలక సమాచారం..!

హైదరాబాద్ : గణేష్ నిమజ్జనంకు భాగ్యనగరం సిద్దమవుతోంది. నిమజ్జనోత్సవం వేళ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ బందోబస్తుతో పాటుగా నిమజ్జన శోభా యాత్ర జరిగే ప్రతీ ప్రాంతంలోనూ నిఘా ఏర్పాటు చేసారు.అదే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. శోభా యాత్ర జరిగే రోడ్ మ్యాప్ ను అధికారులు విడుదల చేసారు.బాలాపూర్ నుంచి గుర్రం చెరువు ట్యాంక్‌పై కట్టమైసమ్మ ఆలయం వద్ద హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశిస్తుంది. కేశవగిరి – చాంద్రాయణగుట్ట ఫ్లై ఓవర్ – ఎడమ మలుపు – ఎంబీఎన్ఆర్ క్రాస్ రోడ్ – ఫలక్‌నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ – అలియాబాద్ – నాగుల్చింత – చార్మినార్ – మదీనా – అఫ్జల్‌గున్ – ఆఫ్ ఎస్‌ఏ బజార్ – ఎంజే మార్కెట్ – అబిడ్స్ క్రాస్ రోడ్ – బషీర్ బాగ్ – లిబర్టీ జంక్షన్ – ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్ (నెక్లెస్ రోడ్) వైపు అంబేద్కర్ విగ్రహం.సికింద్రాబాద్ నుంచి ఊరేగింపు సంగీత్ థియేటర్ – ప్యాట్నీ – ప్యారడైజ్ జంక్షన్ –ఎండీ రోడ్ – రాణిగంజ్ – కర్బలా మైదాన్ – సోనాబాయి మసీదు – ట్యాంక్ బండ్ గుండా వెళుతుంది. ఎన్టీఆర్ మార్గ్ – పీవీఎన్ఆర్ మార్గ్ (నెక్లెస్ రోడ్) చేరుకుంటుంది. చిల్కలగూడ క్రాస్ రోడ్ల నుంచి వచ్చే విగ్రహాలు గాంధీ హాస్పిటల్ – ఆర్టీసీ ఎక్స్ రోడ్ – నారాయణగూడ ఫ్లైఓవర్ – నారాయణగూడ వై జంక్షన్ – హిమాయత్ నగర్ మార్గంలో వెళ్లి లిబర్టీ జంక్షన్ వద్ద ప్రధాన ఊరేగింపులో కలుస్తాయి.ఈస్ట్ జోన్, ఉప్పల్ ప్రాంతం నుంచి ఊరేగింపు రామంతపూర్ – శ్రీ రమణ జంక్షన్ – 6 నెం. జంక్షన్ – తిలక్ నగర్ – శివం రోడ్ – ఓయూ ఎన్‌సీసీ – విద్యా నగర్ టీ జంక్షన్ – హిందీ మహావిద్యాలయ క్రాస్ రోడ్ – ఫీవర్ హాస్పిటల్ – టీవై మండలి – బర్కత్‌పురా



క్రాస్ రోడ్ల మీదుగా వెళుతుంది. వైఎంసీఏ, నారాయణగూడ క్రాస్ రోడ్ చేరుకుని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి వచ్చే ఊరేగింపులో చేరుతుంది. దిల్‌సుఖ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలు ఐఎస్ సదన్ – సైదాబాద్ – చంచల్‌గూడ నుంచి వచ్చే ఊరేగింపుతో నల్గొండ క్రాస్ రోడ్స్‌లో చేరతాయి. పెద్ద విగ్రహాలు మూసారాంబాగ్ మీదుగా అంబర్‌పేట్ వైపు వెళ్తాయి.ఉదయం 6 గంటల నుంచి ట్రాఫిక్ డైవెర్షన్ ప్రధాన ఊరేగింపు మార్గాల్లో విగ్రహాన్ని మోసుకెళ్లే వాహనాలు తప్ప మరే ఇతర వాహనాలు అనుమతి ఉండదు. 17వ తేదీ 10 గంటల నుంచి 18వ తేదీ వరకు ఈ ఆంక్షలు ఉండనున్నాయి. అవసరమైతే ఈ ట్రాఫిక్ ఆంక్షలు పొడిగిస్తాయి. ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్ (నెక్లెస్ రోడ్), ట్యాంక్ బండ్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌లలో 17వ తేదీ 6గంటల నుంచి 18వ తేదీ సాయంత్రం వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. ఆర్టీసీ బస్సుల రూట్‌పై ఆంక్షలు విధించారు.

# ఆనంద నిలయ స్వగృహ కాలనీలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం

రాయల్ జర్నలిజం,రాయచోటి, సెప్టెంబర్ 16:రాయచోటి పట్టణంలోని ఆనంద నిలయ స్వగృహ కాలనీలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆనంద నిలయ స్వగృహ కాలనీలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఆనంద నిలయ స్వగృహ కాలనీలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కాలనీలో ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, వీధిలైట్లు వంటి సమస్యలను పరిష్కరించి కాలనీని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. దీంతో రాయచోటి పట్టణంలోని ఆనంద నిలయ స్వగృహ కాలనీలో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు.కాలనీ



ప్రజల కోరిక మేరకు ట్రాన్స్కో అధికారులతో మాట్లాడి ప్రతి వీధికి వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కరెంటు మీటర్లు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ట్రాన్స్కో అధికారులకు తెలియజేసి ప్రతి ఒక్కరు తమ ఇంటికి మీటర్లు బిగించుకోవాలన్నారు.కాలనీలో అవసరమైన ప్రతి చోటా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి మురికినీరు బయటకు పోయేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆనంద నిలయ స్వగృహ కాలనీ ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యల గురించి అర్జీలు సమర్పించారు సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రివర్యులు వారికి హామీ ఇచ్చారు.

# హర్యానా బీజేపీలో విచిత్రం-ఎన్నికలు తర్వాత సీఎం పోస్టు తేల్చండి..!



న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 5న ఒకే విడతలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ, విపక్ష కాంగ్రెస్ చావో రేవో తేల్చుకుంటున్నాయి. అయితే బీజేపీ ప్రస్తుత సీఎం నాయబ్ సింగ్ సైనీనే మరోసారి సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఎన్నికలకు వెళ్తోంది.ఇది నచ్చని పార్టీ సీనియర్ నేత అనిల్ విజ్ తనకూ ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుతున్నారు. దీంతో ఎన్నికలకు ముందే బీజేపీలో సీఎం కుర్చీ కోసం రేసు మొదలైనట్లే.సీఎం నాయబ్ సింగ్ సైనీని మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి ఎన్నికలకు వెళ్తున్న బీజేపీకి అనిల్ విజ్ షాకిచ్చారు. తానూ రేసులో ఉన్నానని అధిష్టానానికి తేల్చిచెప్పారు. పార్ట నుంచి ఇప్పటివరకూ తాను ఏమీ కోరుకోలేదని, కానీ ప్రజలు తన దగ్గరికి వచ్చి ఇంత సీనియర్ అయిన మీరు సీఎం ఎందుకు కాలేదని అడుగుతున్నారని అనిల్ విజ్ చెప్పుకొచ్చారు. ప్రజల డిమాండ్ తో పాటు తన సీనియార్టీని దృష్టిలో ఉంచుకుని సీఎం పదవికి పోటీ పడుతున్నట్లు తెలిపారు.తనకు సీఎం పదవి ఇవ్వాలా వద్దా అనేది బీజేపీ అధిష్టానం నిర్ణయమని అనిల్ విజ్ తెలిపారు. అడగటం మాత్రం తన హక్కు అన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ఇస్తే హర్యానా రూపంతో పాటు రాష్ట్ర జాతకం మార్చేస్తానని మాత్రం చెప్పుకొచ్చారు. నాయబ్ సైనీని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినా మరొకరు సీఎం పోస్టు అడగకూడదని ఏమీ లేదంటున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకు సీఎం పదవి అడిగే హక్కు ఉందంటున్నారు. దీంతో బీజేపీ అధిష్టానం తలపట్టుకుంటోంది

# టీటీడీలో వైభవంగా ఉత్సవాలు ఆరంభం



అమరావతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు కన్నుల పండువగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు కొనసాగుతాయి. 18వ తేదీన పూర్ణాహుతితో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు.ఈ పవిత్రోత్సవాలకు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు తిరుచానూరు ఆలయ అర్చకులు. ఇందులో భాగంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయంలో సంవత్సరం పొడవునా అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య జరిపే పలు క్రతువుల్లో తెలియక దోషాలు జరుగుతుంటాయి. దీని దుష్ప్రభావాన్ని నివారించేలా ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలను నిర్వహిస్తుంటారు. ఇటీవలే తిరుమల శ్రీవారి ఆలయంలో కూడా పవిత్రోత్సవాలు వైభంగా ముగిశాయి.తిరుచానూరు ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేడు పవిత్ర ప్రతిష్ఠ, 17వ తేదీన పవిత్ర సమర్పణ ఉంటుంది. 18వ తేదీన పూర్ణాహుతితో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా పద్మావతి అమ్మవారి ఆలయంలో జరిగే సేవల్లో పాల్గొనదలిచిన భక్తులు ఒక్కొక్కరు 750 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.దీనికి సంబంధించిన టికెట్లను ఇదివరకే ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. పవిత్రోత్సవాల అంకురార్పణ దృష్టిలో పెట్టకుని ఆదివారం కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేశారు. నేడు అష్టదళ పాద పద్మారాధన సేవ ఉండదు. 17, 18వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్ సేవను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

# తెరపై జమిలి: గుజరాత్‌లో చంద్రబాబు- మోదీతో మంతనాలు?

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఈ ఉదయం ఆయన ప్రత్యేక విమానంలో దేశ రాజధాని నుంచి అహ్మదాబాద్‌కు చేరుకున్నారు.అక్కడి నుంచి రోడ్డు మార్గంలో గాంధీనగర్‌కు బయలుదేరి వెళ్లారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇందులో పాల్గొన్నారు.రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో 2024 నాలుగో విడత సమావేశానికి గాంధీనగర్ ఆతిథ్యాన్ని ఇస్తోండటమే దీనికి కారణం. ఇక్కడి మహాత్మా మందిర్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. ఇందులో పాల్గొనడానికి చంద్రబాబు అక్కడికి వెళ్లారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రసింగ్ పటేల్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీనికి హాజరయ్యారు.ఈ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఏపీ, తెలంగాణ సహా వివిధ రాష్ట్రాలు తమ స్టాల్స్‌ను ఈ ఎక్స్‌పోలో ఏర్పాటు చేశాయి. సంప్రదాయేతర ఇంధన వనరుల్లో పెట్టుబడులను పెట్టడానికి గల అవకాశాలపై సందర్శకులకు వివరిస్తోన్నాయి. రాష్ట్రంలో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే అవకాశాలు, ఇక్కడి వనరులు, పెట్టుబడిదారులకు ప్రభుత్వం కల్పిస్తోన్న రాయితీలు, ఇతర ఆర్థిక ప్రోత్సాహకాల గురించి చంద్రబాబు ఈ సదస్సులో వివరించనున్నారు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలపై ఆయన ఓ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తారని తెలుస్తోంది.కాగా




తాజాగా తెరపైకి వచ్చిన వన్ నేషన్– వన్ ఎలక్షన్ అంశంపై ప్రధాని మోదీతో చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించే అవకాశాలు లేకపోలేదని సమాచారం. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఈ అయిదేళ్ల కాలంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను నిర్వహించబోతోంది.గతంలో ఈ జమిలి ఎన్నికలను నిర్వహించడానికి గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయడానికి ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ సిఫాసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభకు ఒకేసారి పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలంటూ కేంద్రం ఆదేశాలను జారీ చేసినట్లు ఉన్నత స్థాయి అధికార వర్గాలు తెలిపాయి.

# తెలుగు రాష్ట్రాలకు రెండు వందే మెట్రో - రూట్లు ఖరారు..!

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో రెండు వందేభారత్ మెట్రో రైళ్లు రానున్నాయి. ఈ మేరకు రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం నడుస్తున్న ఇంటర్ సిటీ స్థానంలో వందేమెట్రో నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది.దేశంలో తొలి వందేమెట్రో సర్వీసు ప్రారంభం అవుతోంది. అహ్మదాబాద్ – భుజ్ మధ్య ప్రారంభిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు వందేమెట్రో నడిపే రూట్లను అధికారికంగా ఖరారు చేసారు.

**రెండు వందేమెట్రో :** తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ కు ఆదరణ బాగుంది. దీంతో..కొత్తగా మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభిస్తున్నారు. విశాఖ – దుర్గ్ మధ్య వందేభారత్ నేడు అందుబాటులోకి రానుంది. ఈ నెల 19వ తేదీ నుంచి సికింద్రాబాద్ – నాగపూర్ మధ్య మరో వందేభారత్ సర్వీసు ప్రారంభం కానుంది. ఇక..నేటి నుంచి ప్రారంభం అవుతున్న వందేమెట్రో రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయించాలని నిర్ణయించారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి తొలి వందే మెట్రో రైలును తిరుపతితో అనుసంధానం చేయనున్నారు.


**ఇంటర్ సిటీ స్థానంలో :** చెన్నై– తిరుపతి మధ్య తెలుగు రాష్ట్రాల్లో తొలి వందేమెట్రోగా పట్టాలెక్కనుంది. తదుపరి జాబితాలో వరంగల్ మీదుగా సికింద్రాబాద్ – విజయవాడ మధ్య కేటాయించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఈ రూటులో నడుస్తున్న ఇంటర్ సిటీ స్థానంలో అదే సమయంలో ఈ రైలును అందుబాటులోకి తీసుకొస్తున్నారు. దీంతో..తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ సేవలు మరింత పెరగనున్నాయి.100 నుంచి 350 కిలో మీటర్ల దూరం



ఉండే రెండు ప్రధాన నగరాల మధ్య నడిచేలా ఈ రైళ్లను రూపొందించారు. వీటి గరిష్ఠ వేగం 110 కిలో మీటర్లుగా ఉంటుంది.

**రెండు మార్గాలు ఖరారు:** ఇవి పూర్తి ఏసీ రైళ్లు. భవిష్యత్తులో నాన్ ఏసీ రైళ్లను కూడ నడపనున్నారు. ఈ రైళ్లల్లో కనీస ఛార్జీ రూ 30 కాగా, దూరాన్ని బట్టి గరిష్ఠ ఛార్జీ (350 కిలో మీటర్లు) రూ 445గా నిర్ణయించారు. ఈ రైళ్లల్లో ఆటోమేటిక్ డోర్ సిస్టమ్, ప్రయాణికులను అనువైన సీటింగ్ ఉంటుంది.ఈ రైలులో నాలుగేసి బోగీలు ఓ యూనిట్ గా ఉండగా.. ఒక రైలులో కనీసం 12 బోగీలు ఉంటాయి. ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా బోగీలను 16కు పెంచే ఛాన్స్ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ తరహాలో వందేమెట్రో కు సైతం ఆదరణ వస్తుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

# అమరావతి రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధుల జమ..!



అమరావతి : ఏపీ ప్రభుత్వం అమరావతి రైతులకు బకాయిలు విడుదల చేసింది. అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు పెండింగ్‌లో ఉన్న వార్షిక కౌలును సీఆర్డీఏ నేరుగా వారి ఖాతాల్లోజమ చేయనుంది.ఇందు కోసం ప్రభుత్వం రూ 400 కోట్లను విడుదలకు ఆమోద ముద్ర వేసింది.అదే సమయంలో హైకోర్టు భవనం ప్రాంగణంలో అదనపు నిర్మాణాలకు సంబంధించి రూ.13.33 కోట్లను సీఆర్డీఏ విడుదల చేసింది.అమరావతిలో కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రైతులకు పెండింగ్‌లో ఉన్న వార్షిక కౌలును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతిలో పెండింగ్ అంశాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోంది. భూసమీకరణ పెండింగ్ లో ఉన్న గ్రామాల్లో రైతులతో నేరుగా మంత్రి నారాయణ సంప్రదింపులు చేస్తున్నారు. వారిని భూములు ఇచ్చేందుకు ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. భూములు ఇస్తే కోరిన చోట ప్లాట్లు కేటాయిస్తామని హామీ ఇస్తున్నారు.ఇక, అమరావతిలో నిర్మాణాల పైన అధ్యయనం చేసిన చెన్నై ఐఐటీ నిపుణుల బృందాలు ప్రాథమిక నివేదికను అందజేసినట్లు సమాచారం. ఒకటి, రెండు రోజుల్లో తుది నివేదికను అందజేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నివేదికలో మరోవైపు అమరావతిలో హైకోర్టు, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయ భవనాల పునాదులకు ఎలాంటి ఇబ్బంది లేదని తేలింది. ఐదేళ్లుగా నీళ్లలో ఉంటూ, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్న నివాస భవనాల టవర్ల పటిష్ఠతపై చెన్నై, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణులు క్లారిటీ ఇచ్చారు.మరోవైపు శాసనసభ, హైకోర్టు, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయ భవనాలకు ఆర్కిటెక్చరల్ డిజైన్లు, సేవలు అందజేసేందుకు సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. వచ్చే నెల 4 మధ్యాహ్నం 2 గంటలలోపు బిడ్‌లు దాఖలు చేయాలని సూచించింది ప్రభుత్వం. వచ్చే నెల 4న సాయంత్రం టెక్నికల్ బిడ్‌లు ఓపెన్ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సైనిక క్యాంటీన్ ఏర్పాటుకు స్థలం గుర్తింపు



విజయనగరం : దేశ రక్షణ రంగంలో పనిచేసేందుకు యువత కదలిరావాలని ఉమ్మడి విజయనగరం జిల్లా సైనిక సంక్షేమాధికారి కెప్టెన్ పి.సత్యప్రసాద్ కోరారు.కేవలం ఉద్యోగ, ఉపాధి కోసం కాకుండా దేశానికి సేవలందించాలనే కాంక్షతే చేరితే ఆ మేరకు మేలు జరుగుతుందని అన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని సైనికులు, మాజీ సైనికుల సౌకర్యార్థం క్యాంటీన్ ఏర్పాటుకు 40 సెంట్ల స్థలాన్ని గుర్తించామని వివరించారు. ఇళ్ల స్థలాల సమస్య కూడా త్వరలో కొలిక్కి వస్తుందని, ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. దేశం కోసం కష్టపడి పనిచేస్తున్న సైనిక కుటుంబాల సంక్షేమానికి భారత ప్రభుత్వం పలు పథకాలు కూడా అమలు చేస్తోందన్నారు. పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో ప్రస్తుతం 61 మంది విద్యార్థులకు పిఎం స్కాలర్‌షిప్ అందుతోందని చెప్పారు. ఈ వారం తనను కలిసిన ప్రజాశక్తికి ఆయన ముఖాముఖి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూ వివరాలు

**ఉమ్మడి విజయనగరం జిల్లాలో మాజీ సైనికులు ఎంత మంది ఉన్నారు.?**

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో మొత్తంగా 3305 సైనిక కుటుంబాలు ఉన్నాయి. ఇందులో ప్రస్తుతం సైనికులుగా పనిచేస్తున్నవారు 2,818 మంది. మాజీ సైనిక కుటుంబాలు 487 ఉన్నాయి. వీరందరికీ సైనిక సంక్షేమ బోర్డు తరపున నిరంతర సేవలు అందుతున్నాయి.

**సైనికుల్లో జిల్లా, విభాగాల వారీగా ఎంతమంది ఉన్నారు?**

ఉమ్మడి జిల్లాలో 2,818 మంది సైనికులు ఉండగా, వీరిలో అత్యధికంగా విజయనగరం జిల్లాకు చెందినవారు 2,251 మంది ఉన్నారు. ఇందులో ఆర్మీలో 1,762 మంది, నేవీలో 270మంది, ఎయిర్‌ఫోర్స్‌లో 219 మంది ఉన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో మొత్తం 567 మంది ఉంటే, అందులో ఆర్మీలో 467మంది, నేవీలో 60మంది, ఎయిర్‌ఫోర్స్‌లో 40మంది ఉన్నారు. ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలతో పోలిస్తే ఉమ్మడి విజయనగరం జిల్లాలో సైనికులు చాలా తక్కువ మంది ఉన్నారని చెప్పొచ్చు.

**ఇళ్ల స్థలాల ప్రతిపాదన ఎంత వరకు వచ్చింది.?**

ఉద్యోగ విరమణ పొందిన వారికి కేంద్ర ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు పొందేందుకు అవకాశం ఉంది. ఈ విధంగా ఎంతో మంది స్థలాలు పొందారు. ఇంకా పెండింగ్‌లో ఉన్నవారి కోసం విజయనగరం జిల్లా కేంద్రంలోని గాజులరేగలో స్థలాలు ఇచ్చేందుకు చాలా ఏళ్ల క్రితమే ఫైలు నడిచింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీకి సమీపంలో వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించిన స్థలం పక్కన 301 మంది మాజీ సైనిక కుటుంబాల వారికి స్థలాన్ని కూడా గుర్తించారు. ప్రభుత్వమే ఆమోదం తెలిపినప్పటికీ అధికారికంగా సబ్‌డివిజన్ కాలేదు. ఈ ప్రక్రియ పూర్తిచేసేందుకు కలెక్టర్, మంత్రి శ్రీనివాస్ దృష్టిలో పెట్టాం. వారు కూడా సానుకూలంగా స్పందించారు. త్వరలో పట్టాలు అందుతాయని ఆశిస్తున్నాం.

**జిల్లాలో సైనిక క్యాంటీన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా.?**

ఔను! ఈ ప్రాంతంలోని సైనిక కుటుంబాల ఆకాంక్ష ఇది. వీరంతా స్థానికంగా క్యాంటీన్ సదుపాయం కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కానీ, సంఖ్యా పరంగా ఫీజుబిలిటీ లేకపోవడం వల్ల జాప్యం జరిగింది. కనీసం 10 వేల సైనిక కుటుంబ సభ్యులు ఉండాలన్న నిబంధన ప్రస్తుతం ఉమ్మడి విజయనగరం జిల్లా అధిగమించింది. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మా దరఖాస్తు మేరకు గాజులరేగ రెవెన్యూ పరిధిలో 40 సెంట్ల స్థలాన్ని అధికారులు గుర్తించారు. అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉంది. త్వరలోనే స్థలాన్ని అప్పగించే అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రక్రియ పూర్తికాగానే సైనిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యానే క్యాంటీన్ ఏర్పాటవుతుంది.


**ఎంతమందికి పిఎం స్కాలర్‌షిప్ ఇచ్చారు.?**

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలో పిఎం స్కాలర్‌షిప్ కోసం ఈ ఏడాది 71 దరఖాస్తులు అందాయి. ఇందులో 61 మందికి స్కాలర్‌షిప్ మంజూరు చేశాం. మిగిలినవి వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. ఈ పథకం కింద బాలురుకు రూ.2500, బాలికలకు రూ.3 వేలు చొప్పున ప్రతి నెలా అందుతున్నాయి. ఇవన్నీ ఏటా రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది.

**సైనిక రంగంలో యువత పాత్ర గుర్తించి మీ సందేశమేమిటి.?**

ఒకప్పుడు దేశభక్తితో సైనిక దళాల్లో చేరేవారు. వారిలో కనిపించే తెగువ, స్ఫూర్తి, సంకల్పం ఎదుటివారికి ముఖ్యంగా యువతకు ఎంతో ఆదర్శంగా ఉండేది. ప్రస్తుతం అటువంటి విలువలు తగ్గుతున్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉండడొచ్చు. కానీ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కాకుండా దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలనే ఆకాంక్షతో చేరాలనేది నా కోరిక.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ?




న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ఓ కీలక ప్రకటన చేశారు. రెండు రోజుల తర్వాత తన పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. దీంతో పాటు ఢిల్లీలో ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజలు తనకు నిజాయితీగా సర్టిఫికెట్ ఇచ్చేంత వరకు తాను సీఎం కుర్చీలో కూర్చోనని కేజ్రీవాల్ అన్నారు. ఆయన ప్రకటన తర్వాత సీఎం బాధ్యతలు ఎవరు చేపడతారనే ప్రశ్న తలెత్తుతోంది. ఈ రేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో మంత్రి అతిషి పేరు ముందంజలో ఉంది. అతిషి ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. విద్యాశాఖ బాధ్యతలు ఆయనపై ఉన్నాయి. కేజ్రీవాల్, మనీష్ సిసోడియా వంటి అనుభవజ్ఞులైన నాయకులు జైలులో ఉన్నప్పుడు, అతిషి ప్రతి రంగంలోనూ పార్టీ స్వరం పెంచారు. ఆమె కూడా ప్రతి వేదికపై కేజ్రీవాల్ భార్యకు అండగా నిలిచారు. కేజ్రీవాల్‌ను ఎక్కువగా విశ్వసించే నాయకులలో ఆయన ఒకరు.సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన కేజ్రీవాల్ కూడా నాపై అవినీతి ఆరోపణలు చేశారని అన్నారు. కేజ్రీవాల్ నిందితుడిగా ఉన్న కేసులో ఆయన సన్నిహితుడు సిసోడియా కూడా జైలులో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అతిశీకి సీఎం బాధ్యతలు అప్పగించే అవకాశం ఎక్కువగా ఉందని ప్రచారం జరిగింది. అలా చేయకుండా సిసోడియా పేరును ముందుకు తెస్తే.. కేజ్రీవాల్‌పై ఎట్టిపరిస్థితుల్లోనూ ఎదురుదాడికి దిగే అవకాశం బీజేపీకి దక్కేది. కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చి హఠాత్తుగా రాజీనామా చేయడం యాదృచ్ఛికం కాదు. పక్కా వ్యూహంలో భాగంగానే కేజ్రీవాల్ ఈ ప్రకటన చేశారని రాజకీయ నిపుణులు అంటున్నారు. తన సుప్రసిద్ధ భావోద్వేగ రాజకీయ విధానం ద్వారా, ప్రజలను తన వైపుకు తిప్పుకోవాలనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అతిషికి సీఎం బాధ్యతలు అప్పగించడం ద్వారా బీజేపీపై మరింత పదునైన దాడులు చేయవచ్చు.పార్టీ సీనియర్ నాయకులు జైలులో ఉన్న సమయంలో అతిషి రాజకీయ కార్యకలాపాలను మరింత నిశితంగా పరిశీలించారు. జూలై 2015 నుండి 17 ఏప్రిల్ 2018 వరకు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన మనీష్ సిసోడియాకు ఆమె సలహాదారుగా కూడా ఉన్నారు. 2020 ఎన్నికల తర్వాత పార్టీ ఆయనను గోవా యూనిట్‌కి ఇన్‌ఛార్జ్‌గా చేసింది. ఢిల్లీలో జన్మించిన అతిషి పంజాబీ రాజ్‌పుత్ కుటుంబానికి చెందినవాడు. కేజ్రీవాల్ ప్రభుత్వంలో అతిషి 14 శాఖల బాధ్యతలను కలిగి ఉన్నారు. ఇది ప్రస్తుతం ఢిల్లీ ప్రభుత్వంలో అత్యధిక సంఖ్యలో మంత్రిగా ఉంది. దీనికి ఆర్థిక, విద్య, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వంటి ప్రధాన మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఆయన ఎంత పెద్ద పాత్ర పోషిస్తున్నారో దీన్నిబట్టి అర్థమవుతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన స్థానంలో అతిషీని జెండా ఎగురవేయడానికి అనుమతించాలని తన కోరికను వ్యక్తం చేశారు. జైల్లో ఉన్నప్పుడే ఆయన ఈ కోరికను వ్యక్తం చేశారు. ఆగస్టు 15న ఛత్రసాల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో అతిశి జెండాను ఎగురవేయాలని తెలిపారు. ఆయన ప్రతిపాదన తిరస్కరణకు గురైంది.

# 2 ఎకరాలు.. 2 లక్షల కోట్లు.. చంద్రబాబుపై యాంకర్ శ్యామల ఫైర్



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సినీ పరిశ్రమకు గట్టి వాయిస్‌గా నిలబడిన వారిలో యాంకర్ శ్యామల ఒకరు. వైఎస్ కుటుంబంతో సత్సంబంధాలు ఉండటంతో జగన్‌కు గట్టి మద్ధతుదారుగా వ్యవహరిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేశారు. ప్రస్తుతం ఏపీలో టీడీపీ – జనసేన– బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో శ్యామల సైలెంట్ అయ్యారు. అయితే ఆమె సేవలను గుర్తించిన జగన్ తాజాగా శ్యామలకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాల్లోకి వెళితే.తన షోలు, సినిమా ఈవెంట్లు, సినిమాల్లో చిన్నాచితకా ఈవెంట్లతో మంచి పాపులారిటీ సంపాదించారు శ్యామల. క్లీవేజ్ షోకు దూరంగా సాంప్రదాయబద్ధంగా కనిపించేవారు. పెళ్లయి, ఓ బిడ్డకు తల్లయినా శ్యామల అందం కొంచెం కూడా తగ్గలేదు. తన భర్త నరసింహారెడ్డి వైసీపీకి మద్ధతుదారు కావడంతో ఆమె కూడా ఆయన అడుగుజాడల్లోనే నడిచారు. వైఎస్ కుటుంబంతో శ్యామల ఫ్యామిలీకి సన్నిహిత సంబంధాలున్నాయి. జగన్, షర్మిల పాదయాత్రలలో నరసింహారెడ్డి, శ్యామల కనిపించిన సంగతి తెలిసిందే.జగన్మోహన్ రెడ్డికి వీరాభిమాని అయిన శ్యామల.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైసీపీ తరపున ప్రచారం చేశారు . ఈ సందర్భంగా ఓ ఛానెల్‌లో మాట్లాడుతూ .. ముసలి తోడేలు, గుంట నక్క కథ చెప్పింది. ఇది పరోక్షంగా చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌లను ఉద్దేశించినదేనంటూ రెండు పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. తీరా ఎన్నికలు ముగిసి కూటమి అధికారంలోకి రావడంతో తనకు బెదిరింపులు వస్తున్నాయని, చాలా భయమెస్తోందని తనను బతకనీయండి అన్నా అంటూ శ్యామల ఓ వీడియో రిలీజ్ చేశారు.ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీ ప్రక్షాళనపై దృష్టిపెట్టిన వైఎస్ జగన్ .. పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాల కార్యవర్గాలను మారుస్తున్నారు. తాజాగా పార్టీ వాయిస్‌ని బలంగా వినిపించే వారికి కీలక బాధ్యతలు కట్టబెడుతున్నారు జగన్. దీనిలో భాగంగా కొత్తగా నలుగురిని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమించారు. వారే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావు, ఆర్కే రోజా, యాంకర్ శ్యామల. దీనిపై స్పందించిన శ్యాంకర్. తనను పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినందుకు వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఇలా పదవి దక్కిందో లేదో వెంటనే యాక్షన్‌లోకి దిగిపోయారు శ్యామల. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలకు సాయం చేసే విషయంలో జగన్‌మోహన్ రెడ్డిపై పిల్లికి కూడా బిచ్చం వేయని చంద్రబాబు, నారా లోకేష్‌ల సన్నాయి నొక్కులు చూస్తుంటే నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. 2 ఎకరాల నుంచి రూ.2 లక్షల కోట్లకు పైగా సంపాదించుకున్న చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఎంతమందికి సాయపడ్డారని శ్యామల ప్రశ్నించారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ప్రతీకార దాడుల్లో నష్టపోయిన 200 మందికి పైగా బాధిత కుటుంబాలకు వైఎస్ జగన్ సాయాన్ని అందించారని ఆమె తెలిపారు. విశాఖలోని ఓ ఫార్మా కంపెనీలో జరిగిన పేలుడులో 17 మంది చనిపోతే.. ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షలు, గాయపడ్డ 41 మందికి లక్ష చొప్పున జగన్ సాయం అందించారని శ్యామల వెల్లడించారు.

# బాలాపూర్ రికార్డ్ బ్రేక్.. మాదాపూర్ మైహోమ్ భుజా గణేషుడి లడ్డూ ఎన్ని లక్షలో తెలుసా?



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మాదాపూర్ మై హోమ్ భుజాలో గణేశ్ లడ్డూ రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం తనకు తాను పోటీ పడుతూ వేలంపాటలో ముందంజలో ఉండే బాలాపూర్ లడ్డూను కూడా వెనక్కి నెట్టిన మాదాపూర్ మై హోమ్ భుజా గణపతి లడ్డూ వేలం పాటలో అత్యంత ధర పలికింది.మై హోమ్ భుజాలో హోరాహోరిగా సాగిన లడ్డు వేలం పాటలో.. ఖమ్మం జిల్లాకు చెందిన కొండపల్లి గణేష్ రూ.29 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో లడ్డును సొంతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లప్పుడూ ఆ గణనాథుని ఆశీస్సులు మా కుటుంబం పట్ల ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని కొండపల్లి గణేష్ అన్నారు.ప్రతి సంవత్సరం లడ్డు వేలం పాటలు పాల్గొంటున్నాము కానీ లడ్డును కైవసం చేసుకోలేకపోయామని, ఈసారి గణేశుని అనుగ్రహంతో లడ్డును కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన వేలంపాటల్లో ఇదే అత్యధిక ధర కావడం విశేషం. 2021లో ఇక్కడి లడ్డూ రూ.18.50 లక్షలు, గతేడాది రూ.25.50 లక్షలు పలికింది.

# ప్రధాని మోదీ పదవికి ఆయన ఎసరు పెట్టారా?



న్యూఢిల్లీ : బీజేపీలో తిరుగులేని రాజకీయ ఆధిపత్యం చలాయిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ మూడు సార్లు ఆ సీట్లో కూర్చున్నారు. కానీ ఆయన టార్గెట్ 2029పై కూడా ఉంది. ఆయన ఇటీవల ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.2029లోను బీజేపీ గెలుస్తుందని.. తానే ప్రధాని హోదాలో మరోసారి కచ్చితంగా ఈ సదస్సుకు వస్తానని గట్టిగా బల్లగుద్ది మరీ చెప్పారు.దీని అర్థం ఇంకో సారి కూడా ప్రధాని కావాలన్నదే మోదీ ఆలోచన అని విశ్లేషకులు అంటున్నారు. అయితే బీజేపీలో మోదీకి ఈ రోజుకి గట్టిగా పట్టు ఉంది. బీజేపీకి 240 సీట్లు వచ్చాయి. అవి కాస్తా ఏ 200 దగ్గర ఆగిపోయి ఉంటే మోదీ ప్లేస్ లోకి చాలా మంది రేసులోకి వచ్చేవారు. అయితే అటువంటి బాధ లేకుండా మూడోసారి ప్రధాని మోదీనే అయ్యారు. అయితే ఆయన అయిదేళ్లు ఈ పదవిలో ఉండగలరా?ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు పదే పదే కేంద్ర పడిపోతుందని ఎందుకు అంటున్నారు అని ఆరోపిస్తున్నారు. ఇండియా కూటమి నేతలు ఎందుకు అంత బలంగా ఎన్డీయే కూటమి అయిదేళ్లు నడవదని నమ్మకం పెట్టుకున్నారు. ఒక వైపు జేడీయూ.. మరో వైపు టీడీపీ మద్దతుతో ఎన్డీయే నడుస్తోంది.నిజానికి మోదీకి ప్రత్యామ్నాయం ఎవరు అంటే బీజేపీలో చాలా పేర్లు వినిపిస్తాయి. అందులో మొదటిస్థానం నితిన్ గడ్కరీ. ఆయన జాతీయ నాయకుడిగా మూడు దశాబ్దాల పాటు ఉన్నారు. అంతేకాదు ఇప్పటికే దశాబ్దిన్నర క్రితమే జాతీయ ప్రెసిడెంట్ కూడా అయ్యారు. ఆయన్ను ముందుకు తీసుకురావడానికి సంఘ్ పరివార్ చూస్తోందని విశ్లేషకులు అంటున్నారు.ఇక అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్, శివరాజ్ సింగ్ చౌహాన్ ఇలా చాలా పేర్లు ఉన్నాయి. నాకు విపక్షం ప్రధాని పదవి ఆఫర్ ఇచ్చింది. కానీ నేను నైతిక విలువలకు కట్టుబడి నో చెప్పాను అని నితిన్ గడ్కరీ బాంబ్ పేల్చారు. ఇలా నితిన్ తన ఆలోచనలను బయట పెట్టారా అనే చర్చ కూడా నడుస్తోంది. దీంతో ఇప్పుడు ఆయన పేరు జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మొత్తం మీద చూస్తే మోదీ సీటుకే ఆయన గురి పెట్టారా అని కొంతమంది అనుకుంటున్నారు.

# సీఎం పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసిన తర్వాత అన్నా హజారే కీలక ప్రకటన!



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఢిల్లీ రాజకీయ వర్గాల్లో కలకలం రేగుతోంది. సీఎం (అన్నా హజారే) పదవికి రాజీనామా చేస్తున్నట్లు కేజ్రీవాల్ ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోంది.కాగా, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఇప్పుడు సామాజిక కార్యకర్త అన్నా హజారే కేజ్రీవాల్ నిర్ణయంపై స్పందించారు. దీనిపై అన్నా హజారే మాట్లాడుతూ.. 'అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి వెళ్లాలని నిర్ణయించు కున్నప్పుడు నేను నిరాకరించాను' అని అన్నారు.ఈ సందర్భంగా అన్నా హజారే మాట్లాడుతూ.. 'రాజకీయాల్లోకి రావద్దని, సమాజానికి సేవ చేస్తే గొప్ప వ్యక్తి అవుతారని అరవింద్ కేజ్రీవాల్‌కి ముందే చెప్పాను. మేము చాలా సంవత్సరాలు కలిసి ఉన్నాము. ఆ సమయంలో రాజకీయాల్లోకి రావద్దని పదే పదే చెప్పాను. సామాజిక సేవ ఆనందాన్ని ఇస్తుంది. కానీ అతని హృదయంలో ఏముందో నాకు తెలియదు.'ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి విడుదలైన రెండు రోజుల తర్వాత తన సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు మరియు ఢిల్లీలో ముందస్తు ఎన్నికలకు డిమాండ్ చేశారు. ఈ సమయంలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలు నిజాయితీగా ప్రమాణం చేసే వరకు ముఖ్యమంత్రి పదవిలో కూర్చోరు, వచ్చే ఎన్నికల్లో నన్ను సీఎం చేయనివ్వండి' అని అన్నారు.

**'నవంబర్‌లో ఢిల్లీ ఎన్నికలు జరగాలి'**

ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్.. మరికొద్ది రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరుగుతాయని, అయితే నవంబర్‌లో మహారాష్ట్రలో జరిగే ఎన్నికలతో పాటు దేశ రాజధానిలో కూడా ఎన్నికలు నిర్వహించాలని నేను పట్టుబడుతున్నానని కేజ్రీవాల్ చెప్పారు.ప్రజలు నాకు చిత్తశుద్ధితో సర్టిఫికెట్ ఇచ్చినప్పుడే నేను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చుంటాను అని సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం అన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత నేను బలపరీక్ష అనుభవించాలనుకుంటున్నాను. ప్రజలు నిజాయితీపరులమని చెప్పినప్పుడే నేను ముఖ్యమంత్రిని అవుతాను, సిసోడియా ఉప ముఖ్యమంత్రి అవుతారు.

# 'కోరుకున్న చోట స్థలాలిస్తాం'.. ఆ రైతులకు మంత్రి నారాయణ గుడ్‌న్యూస్



అమరావతి: రాజధాని అమరావతిలో వినూత్న కార్యక్రమానికి మంత్రి నారాయణ శ్రీకారం చుట్టారు. ఎర్రబాలెం గ్రామంలో పర్యటించిన ఆయన భూసమీకరణలో భూములు ఇచ్చిన రైతుల నుంచి స్వయంగా అంగీకార పత్రాలు తీసుకున్నారు.ఎర్రబాలెంలో 11 మంది రైతుల నుంచి 12.27 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వీకరించినట్లు తెలిపారు. తమను సంప్రదిస్తే ఇళ్లకే వచ్చి భూములు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ల్యాండ్ పూలింగ్ కింద భూములు ఇచ్చే వారికి కోరుకున్న చోట స్థలాలు ఇస్తామని తెలిపారు. ఐఐటీ రిపోర్ట్ ఆధారంగా రాజధాని నిర్మాణ పనులు చేపడతామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న భూముల్లో ప్లాట్‌లు ఇస్తామని వివరించారు.భూములు ఇచ్చిన మరుసటి రోజే ప్లాట్ ఎంపిక చేసుకునే ఛాన్స్ ఉంటుందన్నారు. రాజధాని కోసం రైతులు నేడు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి సిద్ధమయ్యారని మంత్రి నారాయణ తెలిపారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు లాటరీ పద్ధతిలో ప్లాట్లు ఇచ్చామన్న మంత్రి.. ఇప్పుడు కొంత మేర భూములు మాత్రమే అవసరమని అన్నారు. అందుకే ఇప్పుడు భూములు ఇస్తున్న రైతులకు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నామని మంత్రి ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం దగ్గర ఎక్కడ భూమి ఉందో.. అక్కడ వారు కోరుకున్న ప్లాట్లు ఇస్తామని మంత్రి నారాయణ అన్నారు.

# తెలంగాణలో మొదటి కంటెయినర్ పాఠశాల సిద్ధం




కన్నాయిగూడెం: ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బంగారుపల్లి గొత్తికోయగుంపు అటవీ ప్రాంతంలో ఉంటుంది. ఇక్కడ శాశ్వత నిర్మాణాలకు అటవీశాఖ అనుమతించదు. ఈ తండాలోని పిల్లలు సౌకర్యవంతంగా లేని ఓ గుడిసెలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు.ఓ ఉపాధ్యాయిని, ప్రధానోపాధ్యాయుడు ఉన్నారు. కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. ఈ క్రమంలో కలెక్టర్ దివాకర వినూత్నంగా ఆలోచించి కంటెయినర్(ప్రీ ఫ్యాబ్రికేటెడ్) పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ నిధులు రూ.13 లక్షలతో చేపట్టిన ఈ పనులు పూర్తికావొచ్చాయి. వచ్చే వారంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఇజ్రాయెల్‌ను వణికించిన హూతీలు

జెరూసలెం: యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన క్షిపణి తొలిసారి సెంట్రల్ ఇజ్రాయెల్‌ను తాకింది. ప్రాణనష్టం సంభవించకపోయినా, ఇది ఏకంగా రాజధాని టెల్ అవీవ్ వరకు రావడం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థను దాటడం అంత సులభం కాదు. ఆదివారం ఉదయం హూతీలు ప్రయోగించిన హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణి 11 నిమిషాల్లో దాదాపు రెండు వేల కిలోమీటర్లు ప్రయాణించి సెంట్రల్ గాజాలోని ఖాళీ ప్రదేశంలో పడింది. దీన్ని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. భారీ నష్టమేమీ జరగలేదని, ఎవరికీ గాయాలు కాలేదని స్థానిక అధికారులు తెలిపారు. అయితే బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని షెల్టర్లలోకి ప్రజలు పరుగులు తీస్తున్న దృశ్యాలు ఇజ్రాయెలీ మీడియాలో కనిపించాయి. ఆ సమయంలో సైరన్లు మోగాయని స్థానికులు తెలిపారు. క్షిపణిని అడ్డుకోవడానికి బహుళంచెల గగనతల రక్షణ వ్యవస్థను వినియోగించామని ఇజ్రాయెల్ తెలిపింది. దాంతో క్షిపణిని విజయవంతంగా అడ్డుకున్నారా.. లేదా అనే విషయాన్ని వెల్లడించలేదు. గాజా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి హూతీలు ఎర్రసముద్రంలోని వాణిజ్య నౌకలపైనే కాదు.. ఇజ్రాయెల్‌పైనా క్షిపణులు ప్రయోగిస్తున్నారు. వాటిని ఇజ్రాయెల్ మధ్యలోనే కూల్చివేస్తోంది. జులైలో హూతీలు ప్రయోగించిన ఓ డ్రోన్ మాత్రం టెల్‌అవీవ్ వరకు ప్రయాణించింది.

# ఏపీ సీఎంవో కేంద్రంగా జెత్వానీపై కుట్ర! డీజీపీ సంచలన రిపోర్ట్-ఐపీఎస్ ల అరెస్ట్?



అమరావతి:ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగనన్ కు సన్నిహితుడైన ఓ ముంబై పారిశ్రామికవేత్తను కాపాడే క్రమంలో నటి కాదంబరీ జెత్వానీని అరెస్టు చేసి ఆమెను కుటుంబంతో సహా వేధించిన కేసులో కళ్లు బైర్లు కమ్మే నిజాలు బయటపడుతున్నాయి. జెత్వానీనీ వేధించిన వ్యవహారంలో తాజాగా అరెస్టు అయిన ముగ్గురు ఐపీఎస్ అధికారులు అప్పట్లో ఏం చేశారో డీజీపీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక బయటపెట్టింది. ఈ నివేదికలో అప్పటి సీఎంవో కేంద్రంగా సాగిన కుట్ర బట్టబయలైంది. ఈ ఏడాది జనవరి 31న ఇంటెలిజెన్స్ ఛీఫ్ సీతారామాంజనేయులు విజయవాడ సీపీ కాంతిరాణా టాటా, డీసీపీ విశాల్ గున్నీని సీఎంవోకు పిలిపించడంతో ఈ కుట్ర మొదలైంది. ముంబై నటి కాదంబరి జెత్వానీని ఎట్టి పరిస్థితుల్లోనూ అరెస్టు చేయాలంటూ కాంతి రాణా టాటాకు పీఎస్సార్ ఇచ్చిన మౌఖిక ఆదేశం ఇందులో కీలకమైనది. ఆ తర్వాత ఫిబ్రవరి 2న ఆమెపై కేసు నమోదు చేశారు. అంటే కేసు నమోదు కూడా కాకుండానే జెత్వానీ అరెస్టుకు ఆదేశాలు వెళ్లాయి. పీఎస్సార్ చెప్పిన నోటిమాట ఆధారంగానే కాంతిరాణా టాటా జెత్వానీ అరెస్టుకు ముందే ముంబైకి ఫ్లైట్ టికెట్లు కూడా బుక్ చేయించేశారు. జనవరి 31న జెత్వానీని అరెస్టు చేయాలని కాంతిరాణా టాటా డీసీపీ విశాల్ గున్నీని ఆదేశిస్తే ఆయన ఫిబ్రవరి 1నే అంటే అరెస్టుకు ముందే పోలీసులు ముంబైకి వెళ్లేందుకు టికెట్లు కూడా తీశారు. మొత్తం మీద పీఎస్సార్ నోటిమాటతోనే ముంబైలో ఉన్న జెత్వానీని అరెస్టు చేసేందుకు విజయవాడ కమిషనరేట్ పోలీసుల టీమ్ ముంబైకి వెళ్లడం, ఆమెను అక్రమ కేసులో అరెస్టు చేయడం, విజయవాడ తీసుకొచ్చి వేధించడం, కోర్టులో హాజరుపర్చి రిమాండ్ కు పంపడం జరిగిపోయాయి. దీనిపై డీజీపీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా పీఎస్సార్ తో పాటు ఈ వ్యవహారాన్ని నడిపించిన కాంతి రాణా టాటా, విశాల్ గున్నీని ప్రభుత్వం నిన్న సస్పెండ్ చేసింది. ఇప్పుడు వీరిని అరెస్టు కూడా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జెత్వానీ నేరుగా చేసిన ఫిర్యాదు ఆధారంగా పలువురు పోలీసు అధికారులపై వేటు పడుతోంది. త్వరలో మరింత మందిని సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అదే జరిగితే ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కాబోతోంది.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'రాచరికానికి' చెల్లు



అమరావతి: రాష్ట్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్రిటిష్ వారసత్వ రాచరిక వ్యవస్థకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో స్వస్తి పలికారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉండే ప్రత్యేక ఛాంబర్, రెయిలింగ్ వంటివన్నీ తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా జారీ చేసిన ఆదేశాలతో ఆదివారం నుంచే ఈ మార్పులు మొదలయ్యాయి. ఇప్పటివరకు సబ్‌రిజిస్ట్రార్ పోడియం ఎత్తుగా, అక్కడ చెక్కలతో కూడిన రెయిలింగ్ ఉండేది. ఆ ఛాంబర్‌లోకి వెళ్లకుండా చిన్న తలుపు కూడా ఉండేది. అందులో సబ్‌రిజిస్ట్రార్ ఎత్తులో కూర్చునేవారు. క్రయ విక్రయాలకు వచ్చినవారు ఎవరైనా సరే.. సబ్‌రిజిస్ట్రార్ ముందు నిల్చొని ఉండాల్సిందే. ఇప్పుడిదంతా మారుస్తున్నారు.

**కూర్చోబెట్టి.. నీరు, టీ ఇచ్చి**

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారుల మాదిరిగానే సబ్‌రిజిస్ట్రార్లు కూడా కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎత్తయిన కుర్చీ తొలగిస్తున్నారు. వారి ముందు సామాన్యులూ కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రయ, విక్రయదారులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తే వారికి తాగునీరు అందించడంతో పాటు వీలైతే టీ, కాఫీ అందించాలని మెమోలో పేర్కొన్నారు.

**మంగళవారం నాటికి సిద్ధం!**

ఈ మేరకు విశాఖపట్నం, పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడు తదితర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుకు తగ్గట్లు ఆదివారం మార్పులు చేశారు. సోమవారం సెలవు రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా 290 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్పులు చేసి, మంగళవారం నాటికి స్నేహపూర్వక కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చేలా పనులు చేస్తున్నారు.

# 'ఐక్యతకు మారుపేరు మా ఊరు'.. 60 ఏళ్లుగా ఏకతాటిపై గ్రామస్తులు.. ఆ గ్రామం ఎక్కడంటే?



నల్గొండ :కులాలు మతాల పేరుతో నిత్యం ఏదో ఒకచోట దాడులు చోటు చేసుకుంటున్నాయి. అటువంటి ప్రస్తుత తరుణంలో ఓ గ్రామంలో అన్ని కులాలు, మతాలకు సంబంధించిన ప్రజలంతా ఏళ్ల తరబడి కలిసికట్టుగా పండుగలు ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామీణ కళలకు అక్కడ ప్రజలు నేటికీ జీవం పోస్తున్నారు. అలా నిర్వహించుకున్న క్రమంలో ఏ సందర్భంలోనూ చిన్నపాటి భేదాభిప్రాయాలు కూడా లేకుండా అంతా ఐక్యంగా కలిసిపోతున్నారు. చుట్టుపక్కల గ్రామాల అన్నింటికీ ఆ గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. ఆ గ్రామం మరెక్కడో కాదు నల్గొండ జిల్లాలోని మాడుగుల పల్లి మండలంలోని కేశవాపురం గ్రామం.

**ఊరంతా ఒకే గణనాథుడు..**

గతంలో ఏడు గ్రామాలు కలిపి ఒకే గ్రామపంచాయతీగా కొనసాగిన కేశవాపురం. మాడుగులపల్లి మండలంలోని కేశవాపురం గ్రామంలో ప్రస్తుతం సుమారు 400 లకు పైగా నివాస గృహాలు ఉండగా దాదాపు 1400 మందికి పైగా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ ఎస్సీ, బీసీ ఇతర ఉన్నత కులాల వారు నివాసం ఉంటున్నారు. అయినప్పటికీ కులమతాలకు అతీతంగా కుటుంబ సంబంధాలతో కలిపి పలకరించుకుంటుంటారు. అందరూ కలిపి ఒకే మాట మీద ఉండి ఐక్యంగా జీవిస్తుంటారు. పండుగలు, ఉత్సవాలు అన్ని కుల మతాలకు అతీతంగా నిర్వహించుకుంటారు. అందులో భాగంగానే సుమారు 60 సంవత్సరాలకు పైగా ఆ గ్రామంలో ప్రతి ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఒకే ఒక వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తుంటారు.

ఈ పూజలలో కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొంటారు. గ్రామంలో ఉన్న దాదాపు 5 ముస్లిం కుటుంబాలు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కూడా కొడుతుంటారు. అంతేకాకుండా నవరాత్రి ఉత్సవాలు పూర్తయిన రోజు గణేశుడి శోభాయాత్రలో వినాయకుడి విగ్రహం ముస్లింల ఇంటి ముందుకు వెళ్లిన సందర్భంలో మైనార్టీలు నిండుకుండతో నీటిని తెచ్చి ఆరబోసిన సందర్భాలు మన కళ్లముందు స్పష్టంగా కనిపిస్తుంటాయి.

**గ్రామంలో కళలకు జీవం..**

గ్రామం చిన్నది అయినప్పటికీ అక్కడ కళలకు పెట్టింది పేరు. పదేళ్ల పాప నుంచి 70 ఏళ్లకు పైగా ఉన్న స్త్రీ పురుషులతో సంబంధం లేకుండా అందరూ పాటలు పాడడం, కోలాటం వేయడం, యక్షగానం, భజనలు చేస్తుంటారు. ఏళ్ల తరబడి ప్రతి శనివారం సాయంత్రం ఊరంతా దేవాలయం వద్దకు చేరుకుని రకరకాల పాటలతో ప్రజలంతా కోలాటం, భజనలు, యక్షగానం వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కళారూపాలు ప్రదర్శించే రోజు అందరూ తమ సెల్ ఫోన్లు ఇంటి దగ్గర పెట్టి మరి గుడి దగ్గరికి చేరుకుంటారు. పూర్తిగా కళారూపాలను ప్రదర్శిస్తూనే తమ కష్టసుఖాలను కూడా మర్చిపోతుంటారు. అంతేకాకుండా గ్రామీణ కళలను పరోక్షంగా ప్రత్యక్షంగా పెంచి పోషిస్తున్నారు. ఈ గ్రామస్తులకు కళలను కాపాడుకోవడం, కళాకారులను గౌరవించడం అంటే ఎంతో ఇష్టం.

**ఉత్సవాలన్నీ కూడా కలిసే..**

గ్రామాల్లో సహజంగా ఆయా కులాలకు సంబంధించిన దేవతల పండుగలు ప్రతి ఏటా నిర్వహిస్తుంటారు. కానీ కులానికి ఆ కులం విడివిడిగా వాళ్ల వాళ్ల దేవతలకు సంబంధించిన పండుగలు జరుపుతారు. కానీ ఆ గ్రామంలో మాత్రం శ్రీరామనవమితో పాటు గ్రామదేవతల ఉత్సవాలు, ముస్లిం వర్గాలకు సంబంధించిన పీర్ల పండుగను కూడా అన్ని వర్గాల ప్రజలు కలిసి జరుపుకుంటారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో దళితులకు ఇతర కింది కులాలకు దేవాలయ ప్రవేశం లేదు. కానీ కేశవాపురంలో మాత్రం అందరితోపాటు దళితులకు కూడా దేవాలయానికి వెళ్లి నేరుగా పూజలు చేసుకుంటారు.

**ఐక్యతకు మారుపేరు మా ఊరు..**

మా ఊరు ఐక్యతకు మారుపేరు. గ్రామంలో ఏ విషయంపై నిర్ణయం తీసుకోవాలన్నా అందరం కలిసి తీసుకుంటాం. కులమతాలకు సంబంధం లేకుండా ఊరివాళ్లంతా ఉత్సాహంగా నిర్వహించుకుంటాం అని మోహన్ అనే కేశవపురం గ్రామస్తుడు చెబుతున్నారు. నేను పుట్టక ముందు నుంచే.. బజారు ఒక విగ్రహం పెట్టి పండుగలను పల్సన చేస్తున్న కాలంలో మా ఊరిలో గత 60ఏళ్లకు పై నుంచి ఒకే విగ్రహం పెడుతున్నారు.

# వాళ్లపై హత్యాయత్నాలు ఎందుకు జరగట్లేదో.. మస్క్ పోస్ట్ వైరల్



న్యూఢిల్లీ : అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై కాల్పుల యత్నం జరగడం యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ ఘటనపై స్పేస్ఎక్స్, 'ఎక్స్' సంస్థల అధినేత ఎలాన్ మస్క్ స్పందిస్తూ డెమోక్రాట్ నేతలపై పరోక్షంగా అనుమానాలు వ్యక్తం చేశారు. "అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను హత్య చేసేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదు" అంటూ సందేహం వ్యక్తంచేస్తున్న ఎమోజీని జత చేశారు. ట్రంప్‌నే ఎందుకు చంపాలనుకుంటున్నారని ఓ ఎక్స్ యూజర్ చేసిన పోస్ట్‌పై మస్క్ ఈవిధంగా స్పందించారు. తాజా ఎన్నికల్లో ట్రంప్‌నకు ఈ బిలియనీర్ సంపూర్ణ మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే.

**బైడెన్ లాంటి భద్రత కల్పించాలి: వివేక్ రామస్వామి**

ఈ ఘటనపై భారత సంతతికి చెందిన రిపబ్లికన్ పార్టీ నేత వివేక్ రామస్వామి కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. "మరో హత్యాయత్న ఘటన నుంచి ట్రంప్ క్షేమంగా బయటపడ్డారు. అందుకు భగవంతుడికి కృతజ్ఞతలు. అయితే, ఇలాంటి రాజకీయ హింస ఎన్నటికీ ఆమోదయోగ్యం కాదు. దీన్ని తక్షణమే ఆపాలి. ఇక, ట్రంప్‌నకు కూడా అధ్యక్షుడు బైడెన్‌కు కల్పిస్తున్న అత్యున్నత స్థాయి భద్రతను అందించాలి. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండకూడదు" అని రాసుకొచ్చారు. ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తుపాకీతో సంచరించాడు. దీంతో ఆ వ్యక్తిపై సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో ట్రంప్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు సీక్రెట్ సర్వీస్ అధికారులు పేర్కొన్నారు. అనుమానితుడిని ఎఫ్‌బీఐ అరెస్టు చేసినట్లు అమెరికా కథనాలు వెల్లడించాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ ఇలాంటి ఘటనలు జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది జులైలో ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది. వెంట్రుకవాసిలో ఆయన మృత్యువును తప్పించుకున్నారు.

# స్టాంపులు, రిజిస్ట్రేషన్ల మాజీ ఐజీ రామకృష్ణపై చర్యలకు రంగం సిద్ధం!



అమరావతి: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మాజీ ఐజీ రామకృష్ణపై చర్యలకు రంగం సిద్ధమైంది. నేడో, రేపో ఉత్తర్వులు జారీ కానున్నాయి. అతని హయాంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమాలు చోటు చేసుకోవడం, సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ఓ సంస్థకు అనుకూలంగా నిబంధనలు రూపొందించి టెండరు కట్టబెట్టడం, వారికి రూ.30 కోట్లు ధారపోయడం, వైకాపా నేతలకు లబ్ధి కలిగించేలా ఎసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఉత్తర్వులు ఇవ్వడం, అడ్డగోలుగా ఉద్యోగుల బదిలీలు, మార్గదర్శి చిట్స్‌పై కేసుల నమోదే లక్ష్యంగా ఎలాంటి ఫిర్యాదు లేకున్నా వెంటాడి వేధించడం తదితర అంశాలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా నుంచి ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. వీటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, అంశాల వారీగా స్పష్టత తీసుకుంది. ఆయన అవకతవకలకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. కేంద్రం నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన ఆయన పదవీకాలం ముగియడంతో మళ్లీ వెనక్కి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలోనే ఆయనపై చర్యలకు ఉపక్రమించింది.

# వైసీపీకి ముద్రగడ గుడ్ బై ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీ అత్యంత దారుణంగా ఓడిన సంగతి తెలిసిందే. మొన్నటి ఎన్నికల్లో 11 స్థానాలకే వైసీపీ పరిమితం కావడం. అటు పార్లమెంటు ఎన్నికల్లో కూడా నాలుగు స్థానాలనే సంపాదించుకోగలిగింది. మొన్నటి ఎన్నికల తర్వాత జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా.. దక్కకపోవడం గమనార్హం. అదే సమయంలో జగన్ మోహన్ రెడ్డి పార్టీని ఒక్కొక్కరుగా వీడుతున్నారు. ఇప్పటికే మాజీలు చాలామంది వైసిపికి రాజీనామా చేసి పక్క పార్టీలోకి జంప్ అయ్యేందుకు..చూస్తున్నారు. ఇద్దరు వైసిపి రాజ్యసభ సభ్యులు కూడా రాజీనామా చేయడం జరిగింది. ఇలాంటి నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డికి ముద్రగడ రూపంలో మరోసారి తగలనుంది. మొన్న పిఠాపురం నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి పర్యటించినప్పుడు ముద్రగడ పద్మనాభం ఎక్కడ కనిపించలేదు. దీంతో ఆయన వైసీపీకి దూరంగా ఉంటున్నారని వార్తలు వస్తున్నాయి. తన కూతురు చెప్పినట్లుగా జగన్మోహన్ రెడ్డి బాట పట్టడం లేదట ముద్రగడ. ఇక త్వరలోనే రాజకీయాలకు కూడా గుడ్ బై చెప్పబోతున్నారట.

# ఉచిత ఇసుక సరఫరాపై ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం.. ఖర్చుల భారాన్ని తగ్గించేలా..



అమరావతి : ఉచిత ఇసుక విధానంలో వినియోగదారులపై రవాణా ఖర్చుల భారాన్ని తగ్గించేలా చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉచిత ఇసుక రవాణా ఛార్జీల నియంత్రణపై ప్రభుత్వం కసరత్తు చేసింది. రాష్ట్రం అంతటా ఒకే రకమైన రవాణా ఛార్జీలను వసూలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను స్వల్పంగా తగ్గిస్తూ టారిఫ్ ను ఫిక్ చేస్తూ జీవో విడుదల చేసింది ప్రభుత్వం. ఇసుక రవాణా వాహనాల యజమానులతో సమావేశం అనంతరం రవాణా ఛార్జీల టారిఫ్‌ను ఫిక్స్ చేసింది ప్రభుత్వం. 10 కిలోమీటర్ల వరకు ట్రాక్టర్ కు కిలోమీటర్‌కు టన్‌కి 13.5 రూపాయలు వసూలు చేయాలని సూచించింది. అది 4.5 టన్‌ల వరకు వినాహాయింపు ఇచ్చింది. ఇక ఆరు టైర్ల ట్రక్‌కు కిలోమీటర్‌కి టన్‌కు 10 రూపాయల 70పైసలు 10 టన్‌ల వరకు వసూలు చేయాలని సూచించింది. 10లేదా 12లేదా 14 టైర్ ట్రక్ కు కిలోమీటర్‌కి టన్ కు 9.40 రూపాయలు.. 35 టన్నుల వరకు వసూలు చేయాలని చెప్పింది. అలాగే ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ చేసుకున్నప్పుడే.. ఇంటి వద్దకు డెలివరీ కావాలనుకునే వాళ్లు ఆప్షన్ ఇస్తే, లారీలో ఇసుక సరఫరా చేయనున్నారు. ఇందులో భాగంగా రీచ్‌లు, స్టాక్ పాయింట్ల నుంచి వినియోగదారుల ఇళ్లకు ఇసుక రవాణా చేసేందుకు ఆసక్తి ఉన్న లారీల యజమానులు.. గనులశాఖ వద్ద రిజిస్టర్ చేసుకోవాలని జిల్లాల్లో కలెక్టర్లు ఆదేశించారు. దీంతో అన్ని జిల్లాల్లో కలిపి ఇప్పటికి 3 వేల లారీల యజమానులు తమ వాహనాల వివరాలను నమోదు చేసుకున్నారు. ఇవన్నీ జీపీఎస్ ఉన్నవి కావడంతో.. ఇసుక దారిమళ్లకుండా నిఘా నీడలో సరఫరా జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

# గుండె పోటుతో భార్య మృతి అంటూ భర్త మాస్టర్ ప్లాన్.. చివరికి ట్విస్ట్



అందోల్: కట్టుకున్న భార్యను హత్య చేసి.. ఎవరికి అనుమానం రాకుండా అనారోగ్యంతో మృతి చెందిందంటూ నమ్మించే ప్రయత్నం చేశాడు ఓ భర్త. మృతురాలి కుటుంబీకులు నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. వివరాల్లోకి వెళితే.. అందోలు గ్రామానికి చెందిన వెండికోలు నర్సింలుకు మెదక్ జిల్లా చిట్కుల్ గ్రామానికి చెందిన ఇందిరతో (33)13 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. గత కొంత కాలంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రాంతంలో నర్సింలు గ్యాస్ డెలివరి ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆమెకు చాలా కాలంగా సంతానం లేకపోవడంతో 4 ఏళ్ల క్రితం కూకట్‌పల్లి లో ఉంటున్న లలిత అనే మహిళతో రెండో వివాహం చేసుకున్నాడు. రెండవ భార్యకు ఇద్దరి సంతానం అయ్యింది. కూకట్‌పల్లి ప్రాంతంలోనే 75 గజాల స్థలంలో మూడంతస్తుల భవనాన్ని నర్సింలు నిర్మించాడు. ఇద్దరు భార్యలు, అతని తల్లి లక్ష్మి, ఇద్దరు పిల్లలతో కలిసి ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. మొదటి భార్య ఇందిరా అదే ఇంట్లో కిరాణా షాపు నడుపుతున్నది. ఇందిర తరుచూ ఫోన్‌లు ఎక్కువగా మాట్లాడుతుందని నర్సింలు అనుమానం పెంచుకోగా, ఇద్దరి భార్యల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఆదివారం ఇందిరకు నరసింహులు మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో కోపంతో గుడ్డతో ఇందిరకు శ్వాస ఆడకుండా చేసి హత్య చేశాడు. ఇందిరా చనిపోయిందంటూ బావమరిది బాలకృష్ణకు ఫోన్ చేసి తెలిపాడు. ఎవరికి అనుమానం రాకుండా అనారోగ్యంతో మృతి చెందినట్లుగా చెప్పే ప్రయత్నం చేసాడు. మృతురాలి ఒంటిపై అక్కడక్కడ గాయాలు కనిపించడంతో ఆమె కుటుంబీకులు నర్సింలును గట్టిగా నిలదీయడంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు.

# Woman Sarpanch Leaves IAS Tina Dabi Surprised With Her Fluent English

IAS Tina Dabi often grabs headlines for several reasons pertaining to her personal and professional life. The Union Public Service Commission (UPSC) 2015 topper is known for her work in various districts in Rajasthan.Now, the civil servant made it to the headlines after a video of her went viral on social media.In the video, she is seen awestruck after seeing a woman Sarpanch giving a speech in English. The woman sarpanch was seen wearing a Rajputi dress and veil. She approached the podium to address a gathering.After reaching the podium as the woman Sarpanch started speaking in English, everyone, including IAS Tina Dabi, was left surprised after witnessing her fluency and command over the language. "I am glad to be part of this day. First of all, I welcome our collector, Tina ma'am," the woman said during her speech.As she ended her speech, all the people gave the woman a big round of applause. The video went viral on social media and was widely shared by several users. The woman sarpanch is said to be Sonu Kanwar, who gave the surprising speech in Rajasthan's Barmer. Dabi was recently transferred to Barmer as Collector. The IAS officer was earlier the District Collector for Jaisalmer.While her husband, IAS Pradeep Gawande, was appointed the District Collector of Jalore, approximately 150 km away from Barmer. IAS Tina is a high-profile bureaucrat whose wedding to fellow IAS officer Pradeep Gawande last year grabbed attention. She rose to fame in 2015 when she topped the UPSC Civil Services examination.



# Meet man who cracked UPSC exam to become IPS officer, now suspended due to...

The Andhra Pradesh government has suspended senior IPS officer Vishal Gunni for his alleged involvement in "hastily arresting" and "harassing" a Mumbai-based actor-cum-model without proper investigation in a case filed against her.During the alleged incident, IPS Gunni was Deputy Commissioner of Police (Vijayawada).The action came after an inquiry revealed his role in the alleged harassment of the model. Besides this, the state government also suspended two other senior IPS officers. The woman accused the police officials of threatening her with dire consequences during the previous government if she did not withdraw a case she earlier filed against a top executive of a corporation in Mumbai.

**Who is IPS Vishal Gunni?**

He is a 2010 batch IPS officer of Andhra Pradesh cadre. He cracked the UPSC civil services exam in 2009 and secured All India Rank (AIR) 439. He has been serving as a civil servant for the last 14 years. IPS Gunni was also the deputy inspector general (DIG) in Visakhapatnam. Previously, he also served as the Assistant Superintendent of Police (ASP) in the rural district of Visakhapatnam from 2013 to 2015.Reports suggest he was born and brought up in Bengaluru. He holds a bachelor's degree in Arts from St Joseph College, Bengaluru. The IPS officer is quite active on social media. He has 145K followers on Instagram wherein he often shares pictures from his personal and professional life.



# Duplicate hair oil manufacturing unit busted in Berhampur, name of the brand will shock you



A duplicate hair oil manufacturing unit has been busted in Lane No-4 of Shastri Nagar area of Berhampur City of Ganjam district today.Acting on the allegation, the Badabazar Police conducted a raid and busted the adulterated hair oil manufacturing unit that was using the name, logo and copyrights of a branded hair oil company of the country.During the raid, the cops also seized a huge quantity of raw materials and machines used to prepare the duplicate hair oil. Besides, several packaging items including the bottles and tin containers of different shapes and colours were also seized by the police.The raid was carried out based on allegations of the Kolkata-based Shalimar's Coconut Hair Oil Company, which produces the original hair oil and owns the copyrights."About four to five months ago we got to know that the brand, logo, design, colour and copyrights of Shalimar's was misused with fake oil. However, we had no clue where the oil was manufactured. After we filed a complaint around a month ago, police started an investigation and busted the duplicate oil manufacturing unit today," said Somnath Banerjee, the legal advisor of Shalimar's Company, while speaking to the media persons."They (the fake oil manufacturing unit) kept everything same except the product inside (oil). While the oil of the Shalimar's is prepared with original coconut and in natural process, the duplicate oil was being prepared with Liquid paraffin," he added.

# 'Vande Metro' Renamed As 'Namo Bharat Rapid Rail,' PM Modi To Flag Off First Service In Gujarat Today

Ahead of its debut, the Indian Railways announced the renaming of the 'Vande Metro' service to 'Namo Bharat Rapid Rail' on Monday, September 16. Prime Minister Narendra Modi will flag off India's first Namo Bharat Rapid Rail besides several other Vande Bharat trains during his visit to Gujarat today.The inaugural journey will commence from Bhuj and reach Ahmedabad, covering 359 kilometres in just 5 hours and 45 minutes. The regular service for the passengers will launch on September 17, with a ticket price of Rs 455 for the entire journey, making the journey cost-effective for commuters.The train will run at a maximum speed of 110 kmph and will stop at several stations - Anjar, Gandhidham, Bhachau, Samakhiali, Halvad, Dhrangadhra, Viramgam, Chandlodiya, Sabarmati and Kalupur (Ahmedabad station).



**Redefining Concept Of Metro Travel**

With its launch, the Indian Railways has redefined the concept of metro travel. Unlike traditional metros that operate between urban stations, the Namo Bharat Rapid Rail will cover inter-city destinations, bridging urban centres with surrounding areas. It caters to a broader travel range, unlike urban metro services.It will carry up to 2,058 standing passengers, with seating arrangement for 1,150. The train comes fitted with cushioned sofas for seating and has air-conditioned coaches.Although many people claim that it resembles the Vande Bharat Express, the reality is that features more suburban metro trains as it comes with automatic sliding doors and engines at both ends. It will also be unreserved, allowing passengers to purchase the travel ticket just before its departure.

# 'Sandeep used to gather transgender people's numbers from Facebook to form relationships, biting, pinching, and hitting them'

Sandeep Ghosh has been arrested in connection with the RG Kar case. Along with financial embezzlement, he was also arrested in the Tilottama incident on Saturday.On one hand, the CBI is conducting an investigation and uncovering explosive information, while on the other hand, Sandeep's neighbors and friends are gradually starting to speak out against him.Now, a prominent activist from the transgender community has made explosive allegations against Sandeep. According to them, Sandeep did not respect the transgender community and would form physical relationships with multiple individuals, only to later subject them to abuse.Kazi Ali Aftab stated, "He would gather phone numbers of transgender people through Facebook and call them over. He would then form relationships with them. However, I don't think there is anything inappropriate about the way he formed these relationships. But we have objections to how he expressed his sexuality."He further alleged, "He used to engage in behaviors such as biting, pinching, and hitting. He has done this to three members of our community. However, they could not go to the police at that time because he was influential and also a doctor. He was recognized in society."The individual also claimed, "When we tried to file a complaint with the police, they would likely say that you entered into the relationship voluntarily. In that case, regardless of who the victim is, they end up being blamed."

# India Plays a Key Role in Controlling Bangladesh's Market Prices



An interim government has already been formed in Bangladesh. However, despite the government beginning its work, the market prices in Bangladesh remain unstable.The prices of essential food items, including eggs and potatoes, have been rising sharply.

India's Major Role in Controlling Bangladesh's Market Prices:A few days ago, the price of eggs in Bangladesh had skyrocketed to 15-16 taka per piece due to a shortage in supply compared to the demand. In this situation, India extended its helping hand by exporting 231,040 eggs to Bangladesh. As a result, the price of eggs in the Bangladeshi market dropped to 7-8 taka per piece.After aiding with egg supplies, India is now exporting potatoes to Bangladesh. According to available information, 10 importers from Bangladesh have received import permits (IP) to import potatoes through the Hili land port in Dinajpur. This was confirmed by Yusuf Ali, a senior official at the Hili land port, last Friday morning.He mentioned that to stabilize potato prices in the Bangladeshi market, 10 traders from the Hili port have been granted permission to import potatoes. He also stated that these importers had previously applied for the import permits. With the process nearing completion, potato imports from India will begin soon.In a few days, Bangladeshi importers will be able to bring potatoes from India. Meanwhile, importers from the Hili port have confirmed that 10 traders have been allowed to import potatoes. Since opening the Letter of Credit (LC) takes some time, the import process will commence shortly. Once the potato imports from India begin, it is expected that the price of potatoes in Bangladesh's domestic market will drop significantly.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా





రాయల్ స్పోర్ట్స్

## సన్య మల్హోత్రా స్టన్నింగ్ లెదర్ కోట్ లుక్

సన్యా మల్హోత్రా నేటితరంలో బాలీవుడ్‌లో హాటెస్ట్ టాలెంట్ అన్న సంగతి తెలిసిందే. తన అద్భుతమైన నటప్రతిభ, బహుముఖ ప్రజ్ఞతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ బాలీవుడ్‌లో అత్యంత డిమాండ్ ఉన్న నటీమణిగా ఎదిగింది. విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం దంగల్‌తో సన్య కెరీర్ ప్రారంభమైంది. ఈ చిత్రంలో సన్య రెజ్లర్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పటి నుండి బదాయి హెూ, కథల్, జవాన్ సహా విభిన్న చిత్రాలలో అద్భుత పాత్రల్లో నటించి మెప్పించింది.సినిమాయేతర నేపథ్యం నుండి వచ్చినా కానీ, సన్యా పరిశ్రమలో తనకంటూ ఒక పవర్‌హౌస్ పెర్ఫామర్‌గా స్థిరపడింది. వరుసగా అద్భుతమైన ప్రదర్శనలతో తన పరిధిని విస్తరించింది. సన్య తన అభిమానులకు నిరంతర ఫోటోషూట్లతోను అన్ లిమిటెడ్ ట్రీట్ ని ఇస్తోంది. ఇప్పుడు కూడా తన స్థాయిని స్టైల్ కంటెంట్ ని ఎలివేట్ చేసే ఫోటోషూట్ తో అభిమానుల హృదయాల్లోకి ఈ భామ దూసుకెళ్లింది.సన్య తాజా ఫోటోషూట్ ఇప్పుడు అంతర్జాలంలో హాట్ టాపిక్ గా మారింది. సాన్య మునుపెన్నడూ కనిపించని కొత్త లుక్ తో మెస్మరైజ్ చేస్తోంది. ఆల్ లెదర్ లుక్ తో తన పొడుగు కాళ్ల సౌందర్యాన్ని ఎలివేట్ చేస్తూ సన్య మల్హోత్రా ఇచ్చిన ఫోజ్ ఒకటి ఇంటర్నెట్ లో గుబులు పుట్టిస్తోంది. సన్య ఈసారి ఫోటోషూట్ కోసం రకరకాల డిజైనర్ దుస్తులను ఎంపిక చేసుకుంది. వీటిలో బ్రౌన్ లెదర్ జాకెట్ లో సాన్య ఎంతో ప్రత్యేకంగా కనిపించింది. సాన్య థై హై రూపం.. సాన్య థై స్లిట్ రూపం.. సాన్య లాంగ్ ఫ్రాక్ గెటప్.. సాన్య డిజైనర్ థండర్ షోస్ ఇలా రకరకాల కోణాల్లో ఈ ఫోటోషూట్ ప్రత్యేకంగా మారింది. ప్రస్తుతం ఇది ఇంటర్నెట్‌లో వైరల్‌గా దూసుకెళుతోంది.

## ఉత్తరాదిన తారక మంత్రం ఫలిస్తుందా?




యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన దేవర పాన్ ఇండియా కేటగిరీలో అత్యంత భారీగా విడుదలవుతున్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 27... డే1 చాలా ప్రశ్నలు సమాధానం లభిస్తుంది. పూర్తిగా క్లారిటీ వచ్చే కీలకమైన రోజు అది. తెలుగు రాష్ట్రాలు సహా ఉత్తరాదినా ఈ సినిమాని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రిలీజ్ చేస్తున్నారు గనుక సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రభాస్ తర్వాత అత్యంత భారీ ప్రణాళికతో హిందీ మార్కెట్లోకి దూసుకెళుతున్న తెలుగు హీరోగా ఎన్టీఆర్ రికార్డులకెక్కుతున్నాడు. అయితే ప్రభాస్ రేంజులో అతడి పాచిక పారుతుందా? అంటే ఇప్పుడే చెప్పలేం. మల్టీస్టారర్ ఆర్.ఆర్.ఆర్ తో పోలిస్తే దేవర ఎన్టీఆర్ కి సోలో సినిమాగా పరిగణించాలి. బాలీవుడ్ హీరోయిన్.. బాలీవుడ్ విలన్ లను ఎంపిక చేసుకుని ఎన్టీఆర్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి ఉత్తరాది బెల్ట్ లో ఏ మేరకు క్రేజ్ ఉంది? అన్నది ఇంకా అర్థం కాని గందరగోళంగా ఉంది.అయితే అన్నిటినీ అధిగమించేందుకు ఎన్టీఆర్- కొరటాల బృందం ఉత్తరాది ప్రమోషన్స్ కి అధిక ప్రాధాన్యతను ఇస్తోంది. ఇటీవల దేవర బృందం అంతా ముంబైలో పాగా వేసి ప్రచారంలో వేడి పెంచుతోంది. కపిల్ శర్మ షో సహా వీలున్న ప్రతి వేదికపైనా దేవరకు ప్రమోషన్ తగ్గనీయడం లేదు. మరోవైపు డిజిటల్ గాను తమ సినిమాని థియేటర్లలో చూడాల్సిందిగా ప్రచారం చేస్తున్నారు. ముంబైలోనే ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చేసారు గనుక అక్కడ లోకల్ సినిమా అన్న ఫీలింగ్ తేవడానికి ప్రయత్నించారు. ఆలియా లాంటి బిగ్ స్టార్ దేవరకు కావాల్సినంత ప్రమోషన్ చేస్తోంది. పైగా దిగ్గజం కరణ్ జోహార్ స్వయంగా రిలీజ్ చేస్తూ తేవాల్సిన బజ్ తెచ్చారు. రెండు వరుస బ్లాక్ బస్టర్లు అందుకున్న సందీప్ వంగా ప్రచారం దేవరకు అడ్వాంటేజ్. ఇవన్నీ ఎన్టీఆర్ సినిమాకి ఏమేరకు ప్లస్ అవుతాయో ఇంకా చెప్పలేం.ఏది ఏమైనా దేవరకు భారీ ఓపెనింగులు తేవడమే ధ్యేయంగా అటు ఉత్తరాదినా భారీ ప్రచారం చేస్తున్నారు. కంటెంట్ పరంగా అద్భుతంగా ఉంది అన్న టాక్ వచ్చి పాజిటివ్ సమీక్షలు పడితే దానికి తగ్గట్టే దేవర వసూళ్లకు ఢోఖా ఉండదు. ఇంతకుముందు విడుదలైన ట్రైలర్ కి మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కానీ ట్రైలర్ తో పని లేకుండా సినిమాలో మ్యాటర్ ని ఎలివేట్ చేసి ఉంటే, జనతా గ్యారేజ్ తరహాలో ఆరంభ సమీక్షల్లో పాజిటివిటీ ఉంటే గనుక అది దేవర ఓపెనింగులకు కలిసిరావొచ్చు.ఇటీవల తెలుగు సినిమాలకు ఉత్తరాదిన వెయిట్ పెరిగింది. బాలీవుడ్ లో తెరకెక్కుతున్న భారీ మల్టీస్టారర్లలో మన తెలుగు హీరోలకు ప్రాధాన్యత పెరగడం కలిసొచ్చే అంశం. ఇది మన హీరోల మార్కెట్ రేంజును పెంచుతోంది. ఉత్తరాదిన నెమ్మదిగా మనవాళ్లు దూసుకుపోవడానికి దారి దొరికింది. ఇదే అదనుగా దేవర1తో హిట్టు కొడితే ఎన్టీఆర్ నటించే దేవర 2 కి అది అన్నివిధాలా కలిసి వస్తుంది. బాహుబలి, సలార్ తరహాలో దేవరకు పాజిటివ్ సమీక్షలు పడాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి అంతా సస్పెన్స్. అసలేం జరగనుందో వేచి చూడాలి.

## కార్తీ 29: డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మరో భారీ ప్రాజెక్ట్




తన విభిన్నమైన కథల ఎంపికతో, అద్భుతమైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న కార్తీ, ప్రస్తుతం డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై మరో పెద్ద ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్ట్ కార్తీకి 29వ చిత్రం అవ్వడం విశేషం. ఈ చిత్రానికి తమిజ్ దర్శకత్వం వహించనున్నారు, ఇది ఒక పీరియాడికల్ డ్రామా గా రూపొందనుంది. ఈ భారీ బడ్జెట్ చిత్రం, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మరియు ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్, B4U మోషన్ పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.కార్తీ మరియు డ్రీమ్ వారియర్ పిక్చర్స్ కలయికలో ఇప్పటికే 'ఖాకీ', 'ఖైదీ', 'సుల్తాన్' వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ కాంబినేషన్లో మరింత వైవిధ్యమైన కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి. భారీ స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ పీరియాడికల్ డ్రామా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.దర్శకుడు తమిజ్ గతంలో తన ప్రథమ చిత్రమైన తానక్కరన్ ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సినిమా ప్రముఖ విమర్శకుల ప్రశంసలు పొందటమే కాకుండా, ప్రేక్షకుల నుంచి కూడా విశేష స్పందన తెచ్చుకుంది. దాంతో ఆయన ఈ భారీ ప్రాజెక్ట్ కి దర్శకుడిగా ఎంపికయ్యారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ తో కలిసి కార్తీ మరో కొత్త యంగ్ డైరెక్టర్ తో ఈ ప్రాజెక్ట్ చేయబోతుండటం పరిశ్రమలో చర్చనీయాంశమవుతోంది.కార్తీ 29వ షూటింగ్ త్వరలో ప్రారంభమవుతుంది, సినిమాను 2025 లో విడుదల చేయాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారని మేకర్స్ ప్రకటించారు. పీరియాడికల్ కథాంశంతో, భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా కార్తీ కెరీర్ లో మరో సెన్సేషనల్ హిట్ అవుతుందనే అంచనాలు పెట్టుకున్నారు.ఇక మరోవైపు కార్తి నటించిన సత్యం సుందరం సెప్టెంబర్ 28న రిలీజ్ కాబోతోంది. హీరో కార్తీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం 'సత్యం సుందరం'కి సంబంధించి టీజర్ ఇటీవల విడుదలైంది. '96' ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక వారి 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఈ టీజర్ ప్రేక్షకుల్లో మంచి స్పందన రాబడుతూ, సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.

## ప్లీజ్... కాస్త క్లియర్‌గా చెప్పు థమన్




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్ లోనే విడుదల చేయాలని భావిస్తున్నారు. అందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ డిసెంబర్ లో సినిమా విడుదల చేయడం సాధ్యం కాకుంటే వచ్చే ఏడాది సమ్మర్ వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే దర్శకుడు శంకర్ పై నిర్మాత దిల్ రాజు ఒత్తిడి చేస్తున్నాడనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. త్వరలోనే విడుదల విషయమై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే గేమ్ ఛేంజర్ సినిమా నుంచి ఒక పాట వచ్చింది. ఆ పాట కు మంచి స్పందన వచ్చింది. ఆ పాట వచ్చి చాలా రోజులైనా సెకండ్ సింగిల్ ను ప్రకటించకపోవడంతో ఫ్యాన్స్ తో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు అంతా గేమ్ ఛేంజర్ ఈ ఏడాది విడుదల అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వినాయక చవితి సందర్భంగా గేమ్ ఛేంజర్ రెండో సింగిల్ ను తీసుకు రాబోతున్నట్లు ప్రకటించారు. ఈ నెలలోనే పాట ఉంటుందని అధికారిక ప్రకటన వచ్చింది. కానీ ఎప్పుడు ఆ పాట వస్తుంది అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు.తాజాగా సంగీత దర్శకుడు థమన్ సోషల్ మీడియాలో ఒక ఫోటోను షేర్ చేసి, దాని పై గేమ్ ఛేంజర్ హ్యాష్ ట్యాగ్ ను పెట్టడం జరిగింది. దాంతో గేమ్ ఛేంజర్ సినిమా పాట అప్‌డేట్ హింట్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం థమన్ ఈ వేశాలు మానేసి కాస్త క్లియర్ గా సెకండ్ సింగిల్ అప్డేట్ ఇవ్వచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సెకండ్ సింగల్ కోసం రామ్ చరణ్ ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఉన్నారు. అతి త్వరలోనే సినిమా యూనిట్ సభ్యులు అధికారికంగా తేదీని ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఆ తేదీ ఎప్పుడు అనేదే ఇప్పుడు ఫ్యాన్స్ ను వేధిస్తున్న ప్రశ్న.తమిళ్ స్టార్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న గేమ్ ఛేంజర్ సినిమాను తెలుగు లో మాత్రమే కాకుండా సౌత్ లో అన్ని భాషల్లో విడుదల చేయబోతున్నారు, అలాగే నార్త్ లో హిందీ భాషలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. శంకర్ గత చిత్రం ఇండియన్ 2 ఫలితం కారణంగా గేమ్ ఛేంజర్ సినిమా పై ఒకింత అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ దిల్ రాజు తో పాటు, మెగా కాంపౌండ్ కథ పై సుదీర్ఘమైన కసరత్తు తర్వాతే షూటింగ్ మొదలు పెట్టారు కనుక కచ్చితంగా మంచి ఫలితాన్ని దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. చరణ్ రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నాడు. ఒక పాత్రకు కియారా అద్వానీ హీరోయిన్ గా కనిపించనుండగా, మరో పాత్రకి జోడీగా అంజలి కనిపించబోతుంది. ఈ సినిమాలో ఎస్ జే సూర్య, నవీన్ చంద్ర శ్రీకాంత్ ఇంకా పలువురు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

## నవీన్ పొలిశెట్టి.. ఏం చేస్తున్నాడు?



టాలెంటెడ్ హీరోగా నవీన్ పొలిశెట్టి 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతిరత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ని అందుకున్నాడు. అయితే హీరోగా మంచి ఇమేజ్ ఉన్న కూడా నవీన్ పొలిశెట్టి సినిమా సినిమాకి చాలా గ్యాప్ తీసుకుంటున్నాడు. ఏడాదికి ఒక్క సినిమా కూడా చేయడం లేదు. కథల ఎంపికలో చాలా సెలక్టివ్ గా నవీన్ వెళ్తున్నారు. వచ్చిన ప్రతి ఆఫర్ ని ఒప్పుకోవడం లేదు.ఈ నేపథ్యంలో నవీన్ పొలిశెట్టి గతంలో ఎనౌన్స్ చేసిన 'అనగనగా ఒక రాజు' సినిమాని పక్కన పెట్టాడనే టాక్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో 'అనగనగా ఒక రాజు' సినిమా ఎనౌన్స్ అయ్యింది. ఈ మూవీ టైటిల్ టీజర్ కూడా రిలీజ్ చేశారు. తరువాత ఎందుకనో హోల్డ్ లో పడింది. ఈ కథని అనుదీప్ దర్శకత్వంలో నవీన్ పొలిశెట్టి చేయబోతున్నాడనే ప్రచారం కూడా గతంలో నడిచింది.'అనగనగా ఒక రాజు' హోల్డ్ లో పడటంతో కళ్యాణ్ శంకర్ సితారలో 'మ్యాడ్' మూవీ చేసి సక్సెస్ అందుకున్నాడు. ఇప్పుడు దానికి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్' చేస్తున్నాడు. ఈ మూవీని వచ్చే ఏడాది రిలీజ్ చేయనున్నారు. 'అనగనగా ఒక రోజు' స్క్రిప్ట్ విషయంలో నవీన్ సంతృప్తికరంగా లేకపోవడం వలన పక్కన పెట్టాడనే టాక్ వినిపించింది. అయితే కళ్యాణ్ శంకర్ మరల స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నారని మూవీ కచ్చితంగా పట్టాలెక్కుతుందని అందరూ భావించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ నవీన్ పోలిశెట్టి యూఎస్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు 'ఆయ్' మూవీ దర్శకుడు అంజి మణిపుత్ర దర్శకత్వంలో సినిమాకి నవీన్ పొలిశెట్టి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే మాట వినిపిస్తోంది. గీతా ఆర్ట్స్ 2లో బన్నీవాస్ ఈ సినిమాని నిర్మించబోతున్నారంట. గోదావరి బ్యాక్ డ్రాప్ కథతోనే ఈ సినిమాని కూడా అంజి తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఈ మూవీకి సంబందించిన అఫీషియల్ ప్రకటన రావొచ్చని టాక్.అంటే ఇక సితారలో చేయాల్సిన 'అనగనగా ఒక రాజు' సినిమాని నవీన్ పొలిశెట్టి పూర్తిగా పక్కన పెట్టేసాడనే మాట ఇప్పుడు వినిపిస్తోంది. అయితే ఇది ఎంత వరకు వాస్తవం అనేది మేకర్స్ లేదంటే నవీన్ పొలిశెట్టి నుంచి క్లారిటీ వచ్చే వరకు కన్ఫర్మ్ కాదు. ఏది ఏమైనా నవీన్ గాయం నుంచి కోలుకొని ఇండియా వస్తేనే అన్నింటిపై ఒక స్పష్టత వస్తుంది.

## టీమ్‌ఇండియా తదుపరి సూపర్‌స్టార్ ఎవరు..?ఆసీస్ ఆటగాళ్లు ఎవరిని ఎంచుకున్నారంటే..

బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈనేపథ్యంలో టీమ్‌ఇండియాలో తదుపరి సూపర్‌స్టార్ ఎవరు..?అన్న ప్రశ్నకు ఆస్ట్రేలియా క్రికెటర్లు సమాధానమిచ్చారు. అన్ని ఫార్మాట్లలో మంచి ప్రదర్శన చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న యువ కెరటం యశస్వి జైస్వాల్ వైపే ఆసీస్ క్రికెటర్లు మొగ్గు చూపారు. ప్రపంచ క్రికెట్‌ను అతడే డామినేట్ చేయగలడని విశ్వాసం వ్యక్తంచేశారు.టీమ్‌ఇండియాలో తదుపరి సూపర్‌స్టార్‌గా ఎదిగే క్రికెటర్ ఎవరంటూ పలువురు ఆస్ట్రేలియా ప్లేయర్లను ఓ క్రీడా ఛానల్ ప్రశ్నించింది. స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లయన్, అలెక్స్ కారే.. యశస్వి జైస్వాల్ పేరును ఎంచుకున్నారు. సూపర్‌స్టార్ అయ్యే అవకాశాలు అతడికే ఉన్నాయని స్మిత్ పేర్కొనగా.. మిగతా వారు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఆసీస్ ఆటగాళ్లలో ఎక్కువమంది టీమ్‌ఇండియా క్రికెట్ సంచలనంగా జైస్వాల్‌కే మద్దతు పలికారు. అన్ని ఫార్మాట్లు ఆడగల అద్భుత క్రికెటర్ అని కొనియాడారు.

## టీ20 ప్రపంచకప్‌లో ఆరేళ్లయినా ఆ రికార్డు చెక్కు చెదరలేదు




అక్టోబర్ 3 నుంచి మహిళల టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈ మెగా ఈవెంట్‌లో సత్తా చాటేందుకు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది.భారత మహిళల జట్టుకు సారథ్యం వహిస్తున్న హర్మన్‌ప్రీత్ కౌర్ పేరిట టీ20 వరల్డ్ కప్‌లో ఉన్న ఓ రికార్డు మాత్రం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఈ టోర్నీలో శతకం కొట్టిన ఏకైక భారత మహిళా క్రికెటర్‌గా ఆమె కొనసాగుతున్నారు. ఆరేళ్లు పూర్తయినా ఆ రికార్డు అలాగే ఉంది.2018 టీ20 ప్రపంచకప్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ న్యూజిలాండ్‌పై శతకంతో అదరగొట్టింది. గయానాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆమె ఆకాశమే హద్దుగా చెలరేగింది. అద్భుతమైన షాట్లు కొడుతూ.. 51 బంతుల్లో 103 పరుగులు చేసింది. ఇందులో ఏడు ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు ఉన్నాయి. ఇక 49 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఈ మ్యాచ్‌లో.. భారత్ 34 పరుగుల తేడాతో గెలుపొందింది.అయితే.. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్‌లో ఇప్పటివరకూ ఏ మహిళా క్రికెటర్ సెంచరీ చేయలేదు. ఈ రికార్డు హర్మన్ పేరుపైనే కొనసాగుతోంది. స్మృతి మంధానా 87 పరుగులు (ఐర్లాండ్‌పై 2023లో), 83(ఆస్ట్రేలియాపై 2018లో) పరుగులు చేసి ఈ జాబితాలో తదుపరి స్థానంలో కొనసాగుతోంది.టీ20 ప్రపంచకప్‌ల్లో హర్మన్‌ప్రీత్ 35 మ్యాచ్‌ల్లో 576 పరుగులు చేసింది. ఎక్కువ సిక్స్‌లు కొట్టిన భారత మహిళా క్రికెటర్‌గానూ కొనసాగుతోంది. ఈ టీ20 ప్రపంచకప్‌లో అక్టోబర్ 4న దుబాయ్‌లో భారత్.. న్యూజిలాండ్‌నే ఎదుర్కొంటోంది. దీంతో మరోసారి హర్మన్ ఆ జట్టుపై తన సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.ఇక టీ20 మహిళా ప్రపంచకప్‌లో భారత జట్టు ఒక్కసారి కూడా విజేతగా నిలవలేదు. 2018, 2023లో సెమీస్ వరకూ రాగా.. 2020లో రన్నరప్‌గా నిలిచింది. వచ్చే ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేసి భారత్ విజేతగా నిలవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## ఇప్పటికీ నేను షేన్ వార్న్ నీడలోనే ఉన్నా: నాథన్ లైయన్



ఆస్ట్రేలియా దిగ్గజం షేన్ వార్న్ తర్వాత ఆ జట్టు స్పిన్ విభాగాన్ని నాథన్ లైయన్ నడిపిస్తున్నాడు. ఇప్పటివరకు 129 టెస్టుల్లో 530 వికెట్లు పడగొట్టాడు.అయినా, సరే తాను ఇంకా షేన్ వార్న్ నీడలోనే ఉన్నట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో లైయన్ వెల్లడించాడు. 2011లో నాథన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. అప్పటికే షేన్ వార్న్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి నాలుగేళ్లు అయింది. తొలిసారే ఐదు వికెట్ల ప్రదర్శనతో లైయన్ ఆకట్టుకున్నాడు. వార్న్ స్థాయికి చేరుకోవాలనే ఒత్తిడి ఉండటం మంచిదేనని పేర్కొన్నాడు."నేను ఇప్పటికీ షేన్ వార్న్ నీడలో ఉన్నా. అలా అనుకోవడం చాలా ఆనందంగానే ఉంటుంది. సౌకర్యంగానూ భావిస్తా. షేన్‌వార్న్ స్థాయికి చేరుకోవడం చాలా కష్టం. గత ఐదారేళ్లుగా ఆ ఒత్తిడి నాకు మంచే చేసింది. దానిని గౌరవంగా భావిస్తా. ఒత్తిడిగా ఫీలై నాణ్యమైన ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తా. ఆసీస్ క్రికెట్‌కు వార్న్ చేసినట్లు నేను చేయడం కష్టమే. అలాంటి క్రికెటర్లు తరానికి ఒక్కరు మాత్రమే ఉంటారు. ఆటలో అత్యుత్తమమని నేను భావిస్తా. అతడికి చెడ్డపేరు రానీయకుండా చేయగలిగితే చాలు నా కుటుంబానికి నేనిచ్చే గౌరవం అవుతుంది'' అని లైయన్ వెల్లడించాడు.ఆస్ట్రేలియా తరఫున అత్యధిక టెస్టు వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో నాథన్ లైయన్ మూడో స్థానంలో ఉన్నాడు. షేన్ వార్న్ 145 టెస్టుల్లో 708 వికెట్లు తీసి అగ్రస్థానంలో ఉన్నాడు. గ్లెన్ మెక్‌గ్రాత్ 124 టెస్టుల్లో 563 వికెట్లు తీశాడు. నాథన్ లైయన్ 530 వికెట్లతో థర్డ్‌లో కొనసాగుతున్నాడు. మరో 34 వికెట్లు తీస్తే రెండో స్థానంలోకి వస్తాడు. షేన్ వార్న్ రికార్డును మాత్రం ఎవరూ టచ్ చేయలేరు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com